ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA
PUMPS & MOTORS
Authorised Dealers for
Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 226, పేజీలు - 09
మంగళవారం, నవంబర్ 21, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# కమ్మేస్తున్న కాంగ్రెస్ మేనియా

## - కరిగిపోతున్న కేసీఆర్ హ్యాట్రిక్ స్వప్నం.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల రాజకీయం తారా స్థాయికి చేరింది. మూడు ప్రధాన పార్టీలు గెలుపు పైన ధీమాగా ఉన్నాయి. కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోరు జరుగుతోంది. కాంగ్రెస్ నేతలు తమదే అధికారం అంటూ పూర్తి విశ్వాసంతో కనిపిస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ కీలక నేతలతో ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. కచ్చితంగా 85 సీట్లలో గెలుస్తున్నామని చెప్పుకొచ్చారు.

### చాలా చోట్ల హెూరా హెూరీ

తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోటీ మారింది. సర్వే సంస్థలు ప్రజాభిప్రాయం తెలుసుకొనేందుకు పోటీలు పడుతున్నాయి. ఎన్నికల కోడ్ కారణంగా సర్వేలు బయట పెట్టకపోయినా పార్టీలకు పూర్తి సమాచారం ఇస్తున్నాయి. కాంగ్రెస్ తమదే అధికారం అనే ధీమాతో ఉంది. ఒక విధంగా తప్పకుండా అధికారంలోకి వస్తుందన్న ఒక మేనియా పార్టీని కమ్మేసింది. ఇటు కేసీఆర్ గతం కంటేభిన్నంగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. తనదైన డైలాగులు పంచ్ లు సెంటిమెంట్ అస్త్రాలు కనిపించటం లేదు. ప్రధానంగా పదేళ్ల కాలంలో తెలంగాణ కోసం తీసుకున్న నిర్ణయాలు కరెంటు గురించి కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు ధరణి పోర్టల్ గురించే వివరిస్తున్నారు. ఓటు గురించి ఆలోచన చేయమని సూచిస్తున్నారు.

### టార్గెట్ కేసీఆర్

కాంగ్రెస్ నేతలు కేసీఆర్ లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. దొరల పాలన పోవాలి ప్రజల పాలన రావాలని ఎన్నికల నినాదంగా మార్చుకుంటున్నారు. పార్టీ నాయకత్వం ఢిల్లీ, బెంగళూరు నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక బీజేపీ కోసం ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షాతో పాటుగా బీజేపీ ముఖ్య నేతలు ప్రచారం చేస్తున్నారు. బీసీ సీఎం నినాదం, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చేసిన ప్రకటన తమకు కలిసి వస్తుందని బీజేపీ నమ్ముతోంది. కాంగ్రెస్ పూర్తి భరోసాతో ఉందనే అభిప్రాయం వేళ సీఎం కేసీఆర్ మాత్రం అధికారం ఖాయమని చెబుతున్నారు. కాంగ్రెస్‌లో అప్పుడే సీఎం సీటు కోసం నేతలు పోటీ పడుతుండటం ప్రజలు గమనిస్తున్నారని

6లో



# గవర్నర్ల తీరుపై అసహనం

## - బిల్లుల పెండింగ్‌పై గవర్నర్ల తీరును తప్పుపట్టిన సుప్రీం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ మధ్య పంచాయతీ సుప్రీంకోర్టులో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రభుత్వాలు పంపించిన బిల్లులను ఆమోదించడంలో గవర్నర్ ఆర్ఎన్ రవి చేస్తున్న ఆలస్యాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లుల విషయంలో

6లో

# విభజన హామీలు నెరవేర్చాల్సిందే

## - కేంద్రంపై వాయిస్ పెంచండి - అధికారులకు సీఎం జగన్ సూచన

**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ సోమవారం సీఎస్ సహా పలువురు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర హెూం శాఖ కార్యదర్శి నేతృత్వంలో జరిగే సమావేశంలో రాష్ట్ర విభజనతో

6లో



## కాంగ్రెస్ పాలన బాగుంటే
# టీడీపీ పుట్టేదా.?




### - హస్తానికి అధికారమిస్తే జరిగేది భూ'మేత' అన్న సీఎం

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణను ఆగం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఉన్న రాష్ట్రాన్ని ఆంధ్రలో కలిపితే 58 ఏళ్లు పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని సీఎం కేసీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూరు, స్టేషన్ ఘన్పూర్, నకిరేకల్, నల్గొండ ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం

6లో

# సీఎం జగన్ ఉదారత

- విశాఖ హార్బర్‌లో అగ్నిప్రమాదంలో 36 బోట్లు దగ్ధం
- మత్స్యకారుల కుటుంబాల్లో విషాదం నింపిన ఘటన
- భారీ సాయం ప్రకటించిన సీఎం జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. విశాఖపట్నంలో మత్స్యకారుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిన వైజాగ్ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన బాధితులకు భారీ సాయం ప్రకటించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80 శాతం మేర పరిహారంగా అందించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ ఘటనపై సోమవారం (నవంబర్ 18) ఉదయం జరిగిన సమావేశంలో సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా కలెక్టర్ ఘటనా స్థలానికి వెళ్లారు. ప్రమాదంలో 36 బోట్లు దగ్ధం కాగా, మరో 9 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో రూ. 12 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. 30 కోట్ల రూపాయలకు పైనే నష్టం వాటిల్లిందని మత్స్యకారులు చెబుతున్నారు. ప్రమాదానికి గురైన బోట్లలో రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల

6లో



## వారంతా
# జైలుకే



### - కీలక హామీలు ప్రకటించిన అమిత్ షా

- ఈసారి మూడుసార్లు దీపావళి పండుగ కరుపుకుందామన్న షా
- పసుపు బోర్డుతో ఓసారి, అసెంబ్లీ ఫలితాలు వచ్చాక మరోసారి దీపావళి అన్న అమిత్ షా
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలను మోసం చేశాయని విమర్శలు
- కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉందన్న అమిత్ షా

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానానికి చేరిందని కేంద్ర హెూంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలిపారు. జగిత్యాల జిల్లా మెట్?పల్లి, కోరుట్ల, జనగామ జిల్లాలో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో అమిత్ షా ప్రసంగిస్తూ కాంగ్రెస్,

6లో

## కేసీఆర్ చెప్పినట్లే
# తెలంగాణ నెంబర్ 1

### - కానీ ఆ విషయాల్లో మాత్రమే



**నర్సాపూర్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఒకేరోజు మూడు నుంచి నాలుగు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొని తమ పాలనలో తెలంగాణ ఎన్నో విషయాల్లో నెంబర్ వన్ అయిందని చెబుతున్నారు. తెలంగాణ నెంబర్ 1 అనే కేసీఆర్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సీఎం కేసీఆర్ చెప్పినట్లే తెలంగాణ నెంబర్ 1 అని, అయితే రైతుల ఆత్మహత్యల్లో నెంబర్ 1 అని, నిరుద్యోగ సమస్యల్లో రాష్ట్రం నెంబర్ వన్ అని సీఎం కేసీఆర్ పై సెటైర్లు వేశారు. తాగుబోతుల అడ్డాగా దేశంలోనే నెంబర్ 1గా తెలంగాణను మార్చిన ఘనత సీఎం కేసీఆర్ సొంతమన్నారు. నర్సాపూర్ లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి యాత్రలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు నేతలు పదవుల కోసం అమ్ముడుపోయినా, కార్యకర్తలు మాత్రం పార్టీని గెలిపించడానికి ఇక్కడికి వచ్చారు. పార్టీ ఫిరాయించిన ఒక నమ్మకద్రోహికి బీఆర్ఎస్ ఇక్కడ టికెట్ ఇచ్చిందని ఘాటు

6లో

## కేటీఆర్ సీఎం అయితే
# హరీష్ రావు, కవిత ఔట్

### -బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణా రాష్ట్రంలో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ లో బండి సంజయ్ బీజేపీ అభ్యర్థి పాయల శంకర్ కోసం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆదిలాబాద్ లో రోడ్ షోలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సర్కార్ ను టార్గెట్ చేశారు. కేసీఆర్ కొడుకు

6లో

# వామపక్ష పార్టీలకు ఏమైంది.?

### - ఈసారైనా అసెంబ్లీలో కాలు పెడతారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు, ప్రజా పోరాటల్లో ఆరితేరిన యోధులు, మాటల తూటాలతో ప్రభుత్వాన్ని గద్దె దింపే వాక్చాతుర్యం గల గళాలు, సిద్ధాంతం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమయ్యే నేతలు. ఇదంతా కమ్యూనిస్టు పార్టీల కోసం చెప్పే పరిచయ వాక్యాలు. అంతే కాదు.. ఒకప్పుడు ఎర్రజెండా అంటే ప్రజల్లో ఓ భరోసా

6లో



## మేడ్చల్ మండల పరిధిలోని గిడ్డంగులల్లో ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు





మేడ్చల్ (ప్రశ్న న్యూస్)డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శబరీష్ యొక్క ఆదేశానుసారం సోమవారం రోజు మేడ్చల్ మండల పరిధిలోని గిడ్డంగులలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మాధవయ్య ఆధ్వర్యంలో మేడ్చల్ ఎక్సైజ్ అధికారులు ముక్కుముడిగా దాడులు నిర్వహించారు ఎవరైనా గిడ్డంగులల్లో అక్రమంగా మద్యం నిలువ ఉంచి సరఫరా చేసినట్లయితే కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎవరైనా మద్యం సరఫరా చేస్తూ అనుమానాస్పదంగా కనబడితే టోల్ ఫ్రీ నెంబర్:1800425252, ఎక్సైజ్ సీఐ నెంబర్:8712658740 గల నెంబర్లకు సమాచారం అందించాలని ఎక్సైజ్ కోరారు సమాచారం అందజేసిన వారు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు తనిఖీలలో భాగంగా మేడ్చల్ ఎక్సైజ్ ఎస్ హెచ్.ఓ నవనీత, బాల్ నగర్ ఎక్సైజ్ సీఐ.వేణు కుమార్,మేడ్చల్ క్రైమ్ ఎస్ఐ.కృష్ణయ్య,ఎక్సైజ్ ఎస్ఐలు. సలీం, శ్యాం కుమార్, అనిల్, రఘు, రాఘవ, యూసుఫ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

# బోయిన్ పల్లి డివిజన్ లో వారసులు ప్రచారం

**ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో 15 అపార్ట్మెంట్స్ వాసులతో సమావేశం**

**మూడోసారి మాధవరం కృష్ణారావు గెలుపు ఖాయం**

**గడపగడపకు వారసులు ప్రచారం,మధ్యాహ్నం, సాయంత్రం మాధవరం,ముద్దం**

**మతపెద్దలతో,కుల సంఘాలతో మీటింగ్**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో నేతలు ప్రచారం ముమ్మరం చేస్తూ, సమయం వృదా చేయకుండా ఓటర్లకు పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం బిఆరెఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు తనయుడు మాధవరం సందీప్ రావు, బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తనయుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ కలిసి ముస్లిం బస్తీ, ఎస్సీ బస్తీ పలు ప్రాంతాల్లో గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలుడివిజన్ అభివృద్ధి చూసి ఓటు వెయ్యండి, అలాగే భారీ మెజారిటీతో ఎమ్మెల్యేని గెలిపించాలని కోరారు.ఇదిలాఉంటే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మధ్యాహ్నం మైనారిటీ మత పెద్దలతో సమావేశం అయ్యి సిఎం కేసిఆర్ ముస్లింలకు పెద్ద పీఠంవేసిన విషయాన్ని గుర్తు చేశారు.కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో అపార్ట్మెంట్ వాసులను కలిసిన స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావును గెలుపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు...డివిజన్లో 15 అపార్ట్మెంట్ల వాసులతో సమావేశం నిర్వహించిన ముద్దం నర్సింహా యాదవ్ వారి సమస్యలు తెలుసుకున్నారు. తన పరిధిలో పరిష్కారం అయ్యే చిన్నచిన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సమావేశంలో సూర్య మెన్షన్,వాసవి టవర్స్,వాసవి నివాస్, శ్రీనివాస హోమ్స్, శ్రీనివాస రెసిడెన్సి,శ్రీనివాస నిలయం, అలోపా,గాయత్రి రెసిడెన్సి,అఖిల,మానవి, నియా.. దియా... అపార్ట్మెంట్స్ వాసులతో ఏకగ్రీవంగ బిఆరెఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు.మరోవైపు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఎన్నికల ప్రచారంలో దూసుకొని పోతున్నారు. ఓ వైపు కాలనీ అసోసియేషన్లు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూనే, మరో వైపు పాదయాత్రలు, రోడ్ షో లు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా బాలానగర్ డివిజన్లోని స్థానిక కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో కలిసి రాజు కాలనీ, వినాయక్ నగర్, ఫిరోజ్ గూడ, దిల్ఖుష్ నగర్ లలో రోడ్ షో నిర్వహించారు. భారీ సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. కృష్ణారావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని, ఇప్పటి వరకు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను చూసి తనకు ఓటు వేయాలని, తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్స్ సుముత్ రెడ్డి, మైపాల్ రెడ్డి,అశోక్ రెడ్డి,పవన్ కుమార్,అంజయ్య,అశోక్ వర్ధన్ రెడ్డి,మల్లేష్ యాదవ్, మైపాల్ రెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కలనర్సింగ్ రావు, బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రీ జంగయ్య, బిఆరెఎస్ సినియర్ నాయకులు ఏనుగుల తిరుపతి,కూకట్పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు ఇజాజ్ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్, బోయిన్పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ,అయిలీ, కూకట్పల్లి నియోజకవర్గం కార్మిక కార్యదర్శి పోచయ్య, బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ బంద్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో గల సబ్ స్టేషన్ నుండి వెలువడే విద్యుత్ స్తంభాల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే పనిలో భాగంగా నేడు 21.11.2023 రోజున విద్యుత్ అంతరాయం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని మేడ్చల్ రూరల్ ఏ ఇ.పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు ప్రధానంగా నూతన్ కల్ గ్రామంలో ని, నివాస గృహాలకు, అగ్రికల్చర్, పరిశ్రమంలకు, విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు జరుగుతున్న సౌకర్యానికి చింతిస్తున్నామని ఈ యొక్క విషయానికి విద్యుత్ వినియోదారులు అందరు కూడా సహకరించాలని మేడ్చల్ రూరల్ విద్యుత్ శాఖ ఏ.ఈ తెలిపారు

## ప్రచారంలో తారసపడ్డ వరుడ్నీ ఓటు అడిగిన జెఎంఆర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలవేళలో వింత అనుభవాలుఎదురవుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల తరఫున నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఒకటవవార్డులో చిన్న తొకట్టకు చెందిన వరుడు తన వివాహం సమయం అవుతుందని హడావిడిగా బయలు దేరుతున్న సమయంలో బిఆరెఎస్ పార్టీ కి చెందిన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి బ్రదర్ అంటూ వరుడ్నీ కి వివాహ శుభాకాంక్షలు తెలుపుతూ,మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకే వేయాలని పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు చూపిస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. కొత్త స్టైల్ తో ప్రచారంలో దూసుకుపోతున్న నేతలను చూసి స్థానికులను ఆకట్టుకుంది.ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున జై తెలంగాణ నినాదాలతో హెూరెత్తించారు. కృష్ణారెడ్డి కాలనీ సంజీవయ్య నగర్ కాలనీ రిలయన్స్ విల్లా అయ్యప్ప సొసైటీ గ్రీన్ఫీల్డ్ హనుమాన్ జి సొసైటీ, విట్టల్ నగర్,చిన్నతోకట్ట ,న్యూ బోయిన్పల్లి వార్డ్ వన్ లో పాదయాత్ర నిర్వహించగా స్థానిక టిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితతో పాటు బాబురావు మొయినుద్దీన్ బాబుల్ రావు రాజు శ్రవణ్ విజయ్ సాయికుమార్ అనిల్ సాయిల్ మాన్,సునీల్ శివ రాజు టింకు ఆసిన్ ఖాన్ ఏ నరసింహారావు ప్రభుగుప్తా తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

## లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) శాసనసభ ఎన్నికల లెక్కింపు కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. నూకపల్లిలోని వి ఆర్ కే కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రం ను ఎన్నికల పరిశీలకులు, అదనపు కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు తో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్స్, లెక్కింపు గదులు, ఏజెంట్స్ రూట్, మీడియా పాయింట్, తదితర ఏర్పాట్లను పరిశీకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్ రంజాన్ మీనా, బసవ రాజేంద్ర, వివేకానంద సింగ్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, రిటర్నింగ్ అధికారులు, డి.ఎస్.పి, ఇతర శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి బురద,బిఆరెఎస్ చురక.ఆట మొదలైంది

## కాసుకొండి జెఎంఆర్





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది.కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాత్రం ప్రచారంలో దూకుడుని పక్కకి పెట్టి, అంతర్గత విభేదాలతోగత కొన్ని రోజులుగా ప్రచారంతూతూ మంత్రంగా పూర్తి చేస్తున్నారు.సినిమా ఆటోగ్రాఫీ,పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మూడు సార్లు చొరవ తీసుకున్న ఫలితం శూన్యం. అన్ని నియోజకవర్గాలకు అతీతంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాత్రం అంతర్గత విభేదాల కారణంగా ప్రత్యర్థులకు కలిసొచ్చేనా సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొట్టిన అంశం అందరికీ తెలిసిందే. మంత్రి వచ్చినప్పుడు,విలేకరుల సమావేశంలో కనిపించే ఐక్యత ఆ తర్వాత గ్రౌండ్లో కనిపించడం లేదంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.కేజేఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ శ్రేణులు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ బైక్ ర్యాలీ, సీఎం కేసీఆర్ సభకు సంబంధించి వివరాలను పంచుకున్నారు. స్థానికులు ప్రజలు ఓటర్లు స్వచ్ఛందంగా సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎం.ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్నవీడియో,ఆడియోలు సభ్య సమాజంలో ఉన్నవారు ఎవ్వరు కూడా ఇలా వ్యవహరించరన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక పిరికి పందాలాగా,చిల్లర వేషాలు వేస్తున్నారని మండిపడ్డారు. తండ్రిని కోల్పోయిన ఓ మహిళ ను సొంత సోదరితో సమానంగా చూడాల్సిన వ్యక్తి ఈ విధమైన ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని దుయ్యపడ్డారు.

### విలేకరుల ప్రశ్నలకు జేఎంఆర్ సమాధానం.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రత్యర్థులు ఎన్ని ఎత్తుగడలేసిన గెలుపు బిఆర్ఎస్ పార్టీ దే అంటూ, నలుగురు బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ఒకవైపు ఉండి కుట్రలు కుతంత్రాలు ఎన్ని చేసినా.. మా దరిదాపుల్లోకి వారి మంత్రాలు పనిచేయవని స్పష్టం చేశారు. అలాగే టిఆర్ఎస్ సైనికులు,నేతలు నాయకులు 8 వార్డులలో ఉన్న మాజీలు డివిజన్లో ఉన్న నాయకులు రేపటినుండి ఎన్నికల ప్రచారంలో దుమ్ము లేపుతారన్నారు. గతం, వర్తమానం కాదు, రేపటి కృపనింగ్ చూసి ప్రత్యర్థులకు దడ పుట్టిస్తోంది.ప్రచారానికి వారం రోజుల సమయం ఉన్న సందర్భంగా ప్రత్యర్థిలపై మాట్లాడే సమయం మా వద్ద లేదంటూ గులాబీ బాస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, దివంగత నేత సాయన్న చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్తామని ఓటర్లు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకే వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓట్లకు విజ్ఞప్తి చేశారు.

### ప్రశ్న ఒకరికి సమాధానం మరొకరిది..

ప్రత్యర్థులు ఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసిన గెలుపు వారి దరిచేరదని, సభ్య సమాజంలో ఉంటూ మహిళా అభ్యర్థి పై ఆరోపణలు చేయడం సరి కాదంటూ మమ్మల్ని రెచ్చగొడితే మా వద్ద కూడా ఆడియోలు వీడియోలు ఉన్నాయంటూ విలేకరుల సమావేశంలో ఆవేదనతోవిరుచుకుపడ్డారు సాయన్న వీరాభిమాని టి.ఎన్.శ్రీనివాస్. అవసరమైనప్పుడు అస్త్రాలను బయటపెడతామని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు టి ఎన్.దమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఇటువంటి ఆరోపణలు ప్రత్యర్థులు పునరావృతం చేస్తే సమాధానం మరోలాగా ఉంటుందని టి.ఎన్ హెచ్చరించారు.

### గజ్జలకి సమావేశం సమాచారం లేదా.?

కంటోన్మెంట్ ఎన్నికల ఇంచార్జ్ గా ఎం ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు.కానీ నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ, బిఆరెఎస్ పార్టీ సంక్షేమ పథకాలు పై ప్రజలకి వివరిస్తూ, అభ్యర్థి లాస్యనందిత గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతున్న బివరేజర్స్ కార్పోరేషన్ ఛైర్మన్ గజ్జల నాగేష్ కి నిన్న సమావేశం సమాచారం లేకపోవడం గమనార్హం. గులాబీ సైనికుడిలా సమావేశం మందిరానికి వచ్చేలోపే సమావేశం పూర్తి కావడం, ఆయనకు అవమానంగా భావించి వెంటనే అక్కడనుంచి వెళ్లిపోయారు.

### క్రిస్టియన్ మైనారిటీలు టిఆర్ఎస్ వైపే.

నియోజకవర్గంలోన క్రిస్టియన్ మైనారిటీ ఓటర్లందరు, బిఆర్ఎస్ వైపే ఉన్నారని చెప్పి ధీమా వ్యక్తం చేశారు అభ్యర్థి లాస్య నందిత. కేజెఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన క్రిస్టియన్ మైనారిటీల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని,వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సమాధుల తోట, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు అందుకు కావలసిన స్థలాన్ని కూడా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ముందుండి పూర్తి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంటు నియోజకవర్గ ఇండిపెండెంట్ పాస్టర్స్, ప్రెసిడెంట్ జూలియాస్,అరుణ్ విక్టర్, జనరల్ సెక్రటరీ మనోహర్ పాస్టర్, బిసప్ నెహమ్య,బిసప్ జీవా రత్నం తదితరులు పాల్గొన్నారు.అలాగే విలేకరుల సమావేశంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆరెఎస్ సినియర్ మహిళా నాయకురాలు నివేదిత,మాజీ సభ్యులు పాండు యాదవ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్లు ముప్పిడి గోపాల్, కదీర్వన్, శ్రీనివాస్,కో-అప్షన్ నెంబర్ నర్సింహా ముదిరాజ్, బిఆరెఎస్ సినియర్ నాయకులు మల్లేష్, చంద్రశేఖర్, సంతోష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం జగిత్యాల ఖిలగడ్డ ప్రాంతంలో ఉన్న మైనారిటీ మహిళలకి బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు,నేటి మహిళ అబల కాదు సభల అని నిరూపించాలని, పురుషులకు దీటుగా మహిళలని రంగాల్లో రాణించాలని సూచించారు, మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు. ముస్లిం మైనారిటీ లోని మహిళలకి ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.సఖి 181, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు.

మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్ కి ఫోన్ చేయాలని, వికలాంగుల కి ,పింఛన్ సదరం సర్టిఫికెట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్న, టోల్ ఫ్రీ నెంబర్లకి ఫోను చేయాలని సూచించారు, అనంతరం బేటి బచావో బేటి పడావో పథకం గురించి, సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వరూపరాణి, సూపర్వైజర్ ఐ సి డి ఎస్ జగిత్యాల ప్రాజెక్ట్, రిజ్వానా బేగం, షాహిన్ సుల్తానా, తిరుమలదేవి, అంగన్వాడి టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ కోఆర్డినేటర్ అశ్విని, హేమ శ్రీ, గౌతమి మైనారిటీ మహిళలు పాల్గొనడం జరిగింది.

## శాంతియుత ఎన్నికల నిర్వహణలో పోలీస్ పాత్ర కీలకం

**రానున్న 10 రోజులు పకడ్బంది ప్రణాళికతో ముందుకు సాగాలి**

**ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బందిగా వ్యవహరించాలి: ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించవలసిన విధివిధానాలు, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో సిరిసిల్ల సబ్ డివిసిన్ పరిధిలోని సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, సి.ఐ లు, ఎస్.ఐలతో సమావేశం నిర్వహించిన ఎస్పీ అఖిల్ మహజన్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహనే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీ ప్రణాళికతో పోలీస్ అధికారులు, సిబ్బంది ముందుకు సాగాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బంధీగా విధులు నిర్వహించాలని అదే ఉత్సాహంతో రానున్న 10 రోజులు కూడా ముందుకు సాగాలన్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రచారం ఎక్కువ జరుగనున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు. పోలింగ్ కి ముందు రోజు, పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాతి రోజుతో పాటు ఎన్నికల ఫలితాలు వచ్చే రోజు వరకు జాగ్రత్తగా విధులు నిర్వహించలన్నారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్ లకు రక్షణ కల్పించాలని, ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్దిష్టమైన పోలీస్ బందో బస్త్ ను ముందుగానే ఏర్పాటు చేయడం, ఎన్నికల సంఘం జారిచేసిన ప్రవర్తన నియమాల్ని కచ్చితంగా అమలు పరచాలని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించడంతో పాటు గతంలో జరిగిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ లు ఉపేందర్, శశిధర్ రెడ్డి, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రి హ్యాట్రిక్ కోసం బోయిన్ పల్లిలో శ్రీలత ప్రచారం

**ఫతేనగర్ లో మాధవరం,**

**బోయిన్ పల్లిలో తల్లీకూతుర్ల ప్రచారం**

**అభివృద్ధిని చూసిన ఓట్లు వేయాలి ఎమ్మెల్యే కృష్ణారావు**

**మాధవరం గెలుపుకోసం ఎన్నికల ప్రచారంలో కుటుంబ సభ్యులు**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లిలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేయాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఓట్లకు సూచించారు. ఫతేనగర్ లోని పండాల సతీష్ గౌడ్ తో కలిసి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా పాదయాత్రలో మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో నిరాజనాలు పలికారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఒకప్పుడు ఫతేనగర్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద ర్యాలీలోఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు పాల్గొన్నారు.గత కాంగ్రెస్ పాలనలో ఫతేనగర్ లో మంచినీళ్లులేవు,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటూ, వర్షం వస్తే రోడ్లు జలమయం, బురదమయం అయ్యేవని.. కానీ బీఆర్ఎస్ హయాంలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు స్పష్టం చేశారు.400 కోట్ల రూపాయలతో ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం,గల్లీ గల్లీకి సిసి రోడ్లు, 24 గంటలు విద్యుత్ అందించిన ఘనత కేసిఆర్ కే దక్కకిందని వివరించారు.మరో వైపు అత్యధికంగా కార్మికులు నివసించే ఫతేనగర్ పూర్తి స్థాయిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. 60 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రాష్ట్రము కేవలం 10 ఏళ్లలో సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ సహారంతో ఎలా అభివృద్ధి చేసారో కళ్ళముందు కనిపిస్తుందన్నారు.ఇక కాంగ్రెస్ పార్టీ పలుకుతున్న ప్రగల్భాలు ప్రజలు నమ్మవద్దని గతంలో, విద్యుత్ కోతలతో పరిశ్రమలు, రైతులు అల్లాడిపోయారని మండిపడ్డారు.కర్ణాటకరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అక్కడ జరుగుతున్న దుస్థితిని గమనించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు.అభివృద్ధికి ఓటు వేసి రాబోయే ఎన్నికల్లో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని, మూడో సారి కేసీఆర్ సీఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**బోయిన్ పల్లి డివిజన్ లో లక్ష్మి బాయ్ ప్రచారం:**

బోయిన్ పల్లి డివిజన్ లో వెయ్యి మంది బిఆరెఎస్ మహిళా కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు,కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులకు ఓటర్లు పట్టం కడతారని మాధవరావు కృష్ణారావు సతీమణి లక్ష్మి బాయ్ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయిన్ పల్లి డివిజన్లో స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం,గంగపుత్ర కాలనీ మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలను ఓట్ల అభ్యర్థించారు. కేసిఆర్ ప్రభుత్వం,ఇటు ఎమ్మెల్యేగా కృష్ణారావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మాధవరం కూతురు శ్రీలత కోడలు అమూల్య, కూకట్పల్లి మహిళా ప్రెసిడెంట్ అనిత,మాజీ కౌన్సిలర్ కర్రె లావణ్య జంగయ్య, లలిత అనురాధ శశికళ స్వరూప ఉదయ్ రాణి సరోజ ఉమా రాజేశ్వరి శాలిని సంతోషి ఈశ్వరమ్మ,ఉమా రోజా దేవి కొండమ్మ కమల పద్మ, జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, మల్లేష్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి,మట్టి శ్రీనివాస్,రాజు గౌడ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాలరాజ్, ఖదీర్, కృష్ణారెడ్డి జహంగీర్ భాయ్, కూకట్పల్లి కార్మిక విభాగ కార్యదర్శి సిహెచ్ పోచయ్య కుర్మ ,ఐలేష్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను ఢీకొడుతున్న సైన్యసేన

**ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమివ్వాలని ప్రచారం**

**కాంగ్రెస్, బీజేపీల ఓట్లు తగ్గిస్తానంటున్న స్వతంత్ర అభ్యర్థి**

**ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం చేస్తున్న ఎర్రోళ్ల నరేశ్**

**డోలి గుర్తుకే ఓటేసి గెలిపించాలని యువనాయకుడి విజ్ఞప్తి**





కామారెడ్డి (ప్రశ్న న్యూస్) కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి నియోజకవర్గం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ నియోజకవర్గంలో అధికార పార్టీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్, ప్రతిపక్ష నేత, టీపీసీసీ చీఫ్ ఇప్పటికే బరిలోకి దిగారు. మరోవైపు ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులకు కొదవేలేదు. కామారెడ్డిలో లేక్కలేనంత మంది సీఎం కేసీఆర్ పై పోటీ చేస్తున్నారు. ఓ వైపు రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న తీవ్ర అసంతృప్తులను చల్లార్చేందుకు ఓ వైపు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఆయన పోటీ చేస్తున్న నియోజకవర్గంలోనే అత్యధిక మంది స్వతంత్ర అభ్యర్థులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్, బలమైన ఇండిపెండెంట్ అభ్యర్థి, కామారెడ్డి ప్రభుత్వాస్పత్రి వద్ద నిత్యం అన్నదానం చేసే ఎర్రోళ్ల నరేశ్ బరిలోకి దిగుతుండటం గమనార్హం.

**సైన్యసేనతో కామారెడ్డిలో నరేశ్ కి ప్రత్యేక గుర్తింపు..**

అయితే ప్రముఖ సామాజిక కార్యకర్త, సైన్యసేన స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ ఎర్రోళ్ల నరేశ్, ఈసారి కామారెడ్డి బరిలోకి దిగారు. ఈ మేరకు తాను కేసీఆర్ కు పోటీగా ఎన్నికల్లోకి దిగినట్లు చెబుతున్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే కామారెడ్డిలో అవినీతి లేకుండా చూస్తానన్నారు. ఉద్యోగాల్లో మోసం, యువత భవిష్యత్ ను అమ్ముకోవడం, ఇసుక దోపీడీ, అడ్డగోలుగా బెల్ట్ షాపులు, రేషన్ సరుకులు పక్కదారి పడుతున్నాయని నరేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల డబ్బును విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్న అధికారులను, ప్రజాప్రతినిధులను కట్టడి చేసి, ఆ డబ్బును నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చుపెడాతానని అభ్యర్థి హామీ ఇస్తున్నారు. కామారెడ్డికి సువర్ణ పరిపాలన అందిస్తానని మాట ఇస్తున్నారు. ఈ క్రమంలోనే డోలి గుర్తుకే ఓటేసి తనను భారీ మెజారిటీ గెలిపించాలని ఓటర్లను ఎర్రోళ్ల నరేశ్ కోరుతున్నారు.

# బిఆర్ఎస్ ను గద్దధించే సత్తా కాంగ్రెస్ కే ఉంది,బండి రమేష్

**కాంగ్రెస్ అభ్యర్థికి సిపిఐమద్దతు**

**కూకట్ పల్లి నియోజకవర్గంలో కార్మిక సంఘాలు కోకొల్లలు**

**ఏక్ డక్క మారో,దఃఖలన్ని మాయం**

**ఆరు గ్యారెంటీలు అందరి జీవితాల్లో ఆనందం అది నా గ్యారెంటీ బండి**

**హస్తం మన నేస్తం, చేతి గుర్తు కే మీ ఓటు అంటున్న రమేష్**

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకి పుంజుకుంటుంది.ఒకవైపు చేరికలు,మరోవైపు ప్రచారంలో దూసుకుపోతూ ప్రజా సమస్యలను తెలుసుకుని, రాబోయేది కాంగ్రెస్ప్రభుత్వమే, పరిష్కారం చేసేది కాంగ్రెస్సే అని భీమా వ్యక్తం చేస్తున్నారు కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థి బండి రమేష్. ఎన్నికల ప్రచారంలో భాగంగా మూసాపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పాదయాత్ర చేస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు. పెన్షన్లు,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని స్థానికులు టిఆర్ఎస్ నేతలపైన ఆరోపణలు చేయడమే కాకుండా, కాంగ్రెస్ అభ్యర్థి దృష్టికి తీసుకువెళ్లి తమ ఆవేదన వివరించారు.ఇక ఖాళీ భూముల వేటలో ఉండి కబ్జాలు చేసుకుంటూ, ప్రజాధనాన్ని కొల్లగొట్టిన నాయకులని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు.దివంగత నేత పీజేఆర్ చేసినట్లు సేవలు చేసేందుకు నేను ఉన్నాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ



రాజ్పుత్,రమేష్,నరసింహ, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ,రమాదేవి,కనకయ్య శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కు సిపిఐ నేతల మద్దతు..**

కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ కు సిపిఐ నేతలు మద్దతు పలికారు. ఎన్నికల ప్రచారంలో స్వచ్ఛందంగా సిపిఐ నేతలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తున్నారు. బాలానగర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో సిపిఐ మండల కార్యదర్శి జి కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసి హస్తం గుర్తుకు ఓటేసి బండి రమేష్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఈక్వల్ రాజు సిపిఐ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**కూకట్ పల్లి కాంగ్రెస్ గూటికి మైనారిటీలు,మహిళలు.**

బోయినిపల్లి లో బిజెపి ఖాళీ, కాంగ్రెస్కు కలిసి వస్తున్న మేనిఫెస్టో.కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోకు ఆకర్షితులైన మహిళలు మైనారిటీలు ఆయా పార్టీలను వీడి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో



గూటికి చేరారు.పార్టీ కండువా కప్పిన బండి రమేష్ వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు.బోయిన్ పల్లి డివిజన్ కు సంబంధించి కొద్దిమంది మైనారిటీ యువకులు టిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్నారు.9 ఏళ్లుగా పార్టీ కోసం పని చేసిన తమకు ఎటువంటి న్యాయం జరగలేదని,గొడవలు జరిగితే తమ పైన కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పార్టీ మారాలని నిర్ణయించుకుని 50 మంది స్థానిక సోదరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిజెపి పార్టీకి చెందిన మహిళ నాయకులు కూడా ఆ పార్టీని వీడారు. మహిళల కోసం కే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలు తమకు లాభం చేకూరుతాయని ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మహిళా నాయకురాలు వివరించారు.ఓల్డ్ బోయిన్ పల్లి నల్లోల రాజేందర్ బ్లాక్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది పైచిలుకు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం నెలకు 2వేల ఐదు వందలరూపాయలు, 500 రూపాయలకే గ్యాస్, పై చదువుల కోసం ఐదు లక్షల రూపాయలు పేదండి బిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు తులం బంగారం ఇవన్నీ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగ పడతాయని మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైనది ఓటుహక్కే ఆర్డీఓ హనుమాన్ నాయక్.



మంథని ( ప్రశ్న న్యూస్ )ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైనది ఓటు హక్కు అని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, మంథని రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ హనుమా నాయక్ లు పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, పాలనాధికారి ముజిమ్మిల్లా ఖాన్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ లు, అన్ని విభాగాల అధికారులు కలసి ఓటర్ అవగాహన కోసం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ ఓటు హక్కు గల ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్, మంథని తాసిల్దార్ రాజయ్య, మీడియా సెల్ నోడల్ అధికారి తూము రవీందర్, నాయబ్ తాసిల్దార్ గిరిప్రసాద్, మంథని ఎంపీడీవో రమేష్, మంథని ఎస్సైలు కిరణ్ కుమార్, రాణి వర్మ, సంక్షేమ శాఖ సూపర్డెంట్ కొట్టే రాజయ్య, రెవెన్యూ అధికారులు రాజిరెడ్డి, త్రివేణి, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సంక్షేమ శాఖ సిబ్బంది, జూనియర్ కళాశాల సిబ్బంది, బూతు లెవెల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి: మంత్రి కేటీఆర్

**ఉప్పల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాం**

**వ్యాపారం చేసుకునే అభ్యర్థి కానీ, కమిషన్లకు కక్కుర్తి పడే అభ్యర్థి కాదు**

**రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా,ఉప్పల్ రింగ్ రోడ్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మరియు పలువురు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉప్పల్ రోడ్డు షో కి విచ్చేసిన సోదర సోదరీమణులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు, అందరికీ నమస్కారాలు.మీ అందర్నీ చూస్తుంటే ఉప్పల్లోగెలిచిపోయామనిపిస్తుంది.బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో అందరూ సమిష్టిగా పని చేస్తున్నారు.ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.ఇక్కడికి విచ్చేసిన మీ అందరిని చూస్తుంటే ఏ పోటీ లేకుండానే ఎలక్షన్ అయిపోయినట్లుగా కనబడుతుంది.గడిచిన ఐదు సంవత్సరాలలో ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీళ్లు, రోడ్లు మరియు చెయ్యాల్సిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేస్తున్నాం.ఇంకా చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి.30 తారీఖు మీరందరూ ఓటింగ్ లో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరుతున్నాను,మేము చేసిన అభివృద్ధి మీ కళ్లముందే స్కై వాక్ రూపంలో కనపడుతుంది.మెట్రోని ఈసీఐఎల్ కాప్రా దాక తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. తప్పకుండా తీసుకెళ్తాము.డ్రైనేజీ వ్యవస్థని మంచిగా చేసుకోవాల్సిన అవసరం ఉంది అది కూడా తప్పకుండా చేస్తాము,ఉప్పల్లో ఉండే పారిశ్రామిక వాడల వారందరికీ 24గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల సంపూర్ణంగా ఉత్పత్తి జరుగుతుంది. వారికి ఇంకా కొన్ని మంచి కార్యక్రమాలు రూపొందించబోతున్నాం, డిసెంబర్ 3 తర్వాత, కెసిఆర్ గ ముఖ్యమంత్రి అయిన తర్వాత, నాలుగు కొత్త కార్యక్రమాలు మొదలు పెడుతున్నాము.అవన్నీ కూడా డిసెంబర్ 3 తారీకు తర్వాత లక్ష్మారెడ్డి గెలిచాక ఆ కొత్త కార్యక్రమాలు మొదలు పెడతాము.మొదటిది సౌభాగ్య లక్ష్మి కార్యక్రమం18 ఏండ్లు నిండిన మహిళలందరికీ నెలకు 3వేల రూపాయల భృతి ఇచ్చే కార్యక్రమం అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం అదేవిధంగా కేసీఆర్ బీమా అనే కార్యక్రమం ఇవన్నీ గెలిచిన తర్వాత అమలు చేస్తాము.ఉప్పల్లో డెవలప్మెంట్ జరగాలన్నా, ఐటీ కంపెనీలు రావాలన్నా, మన రహదారులు బాగుపడాలన్నా, కెసిఆర్ నాయకత్వంలో బాగుపడతాయి తప్ప అల్లాటప్ప నాయకుల వల్ల కాదు,30 వ తారీఖు నాడు తప్పకుండా ఓటింగ్లో పాల్గొనండి కారు గుర్తుకు ఓటెయ్యండి, భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించండి, పూటకొకరు మాట్లాడే మాటలను ఎవరు నమ్మద్దని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని జరగబోయే ఎన్నికల్లో బంధువులకు,



స్నేహితులకు, అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని తెలపాలని, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.

# అచ్చంపేట కాంగ్రెస్ విజయ భేరీ భారీ బహిరంగ సభ

**సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎంపీ డా. మల్లు రవి**

**నాగర్ కర్నూల్** అచ్చంపేట కాంగ్రెస్ విజయ భేరీ భారీ బహిరంగ సభ ఈ నెల 21 న నిర్వహిస్తున్నట్లు అట్టి సభస్థలం యొక్క ఏర్పాట్లను ఆదివారం పీసి సి ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ డా. మల్లు రవి మరియూ అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.వంశీకృష్ణ ,పరిశీలించారు.మరియుఅచ్చంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు నేడు 21 న స్థలం శ్యామ్స్ ఫంక్షన్ హాల్ వెనుక సమయం:- మధ్యాహ్నం 3:00లకు ,ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియురాష్ట్ర సీనియర్ నాయకులు పాల్గొంటారు.కావున అచ్చంపేట నియోజకవర్గం లోని నాయకులు,కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గ ప్రజలు అందరు కూడా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు పిలుపునిచ్చారు.

# నాటుసారా వ్యాపారంలో నలుగురు అరెస్ట్..

**సామర్లకోట** మండల పరిధిలో నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న నలుగురిని ఎక్సైజ్ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు సోమవారం ఉదయం అరెస్టు చేశారు.కాకినాడ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుంచి విస్తృత దాడులు నిర్వహించారు.అనంతరం ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఇటీవల కాకినాడ జిల్లా పరిధిలోని ఎక్సైజ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తమ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ సంయుక్త సంచాలకులు ప్రేమ్ ఖాజాల్ జరిపిన సమీక్షలో సామర్లకోట మండల పరిధిలో నాటుసారా వ్యాపారాలు అధికంగా ఉన్నట్టు ఫిర్యాదులు వస్తున్న తమ దృష్టికి ఉన్నతాధికారులు తీసుకు వచ్చారన్నారు.దానితో ఈరోజు తెల్లవారు జాము నుంచి దాడులు చేపట్టామన్నారు.దానిలో సామర్లకోట మండలం మాధవ పట్టణం గ్రామంలో రెడ్డి బేబీ, వికే రాయపూరం గ్రామంలో బత్తుల చక్రం, సామర్లకోట పట్టణం కుమ్మరవీధి కి చెందిన సాయిబాబు లను సారా విక్రయిస్తుండగా ఒక్కొక్కరి వద్ద నుంచి 5 లీటర్లు చొప్పున సారాతో అరెస్టు చేసినట్టు చెప్పారు.అలాగే సామర్లకోట పట్టణం లోని మఠం సెంటర్లో ప్రభుత్వ మద్యం షాపులు తెరవక ముందే తెల్లవారు జాము నుంచే మద్యం విక్రయిస్తున్న నొక్కుల్ల నరసింహ మూర్తి ని అరెస్టు చేసినట్టు చెప్పారు.వీరిని తదుపరి చర్యలు నిమిత్తం కాకినాడ ఎక్సైజ్ నార్త్ స్టేషన్ కు అప్పగిస్తున్నట్టు చెప్పారు.కాగా ఈ దాడులు సంక్రాంతి పండుగ వరకు కొనసాగించి సారా రహిత సామర్లకోట గా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు చెప్పారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయినట్టేనా.?

## కాంగ్రెస్ లో ఉన్న పెద్ద నాయకులు బిఆర్ఎస్ లో చేరిక
## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి కి గెలుపు కష్టమేనా.?
## నియోజకవర్గంపై పట్టులేని నాయకుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం వెనకాల ఆంతర్యం ఏమిటి.?



కాప్రా (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించిన తర్వాత సీనియర్ నాయకులు చాలామంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పరమేశ్వర్ రెడ్డి ఇంటింటికి పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ నియోజకవర్గంలో తిరుగుతున్న సమయంలో అంతా తానై ఒక్కడే పార్టీలో కార్యక్రమాలను రూపొందించుకుంటూ సమావేశాలు నిర్వహించుకుంటూ ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరించుకుంటూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీలో తాను తప్ప చెప్పుకోదగ్గ ఒక్క నాయకుడు లేకపోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏమి చేయాలో తోచక రోజురోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం చూస్తుంటే ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పరమేశ్వర్ రెడ్డిని ప్రకటించి పెద్ద తప్పు చేసిందా.? అని కాంగ్రెస్ పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు దూరం కావడం చెప్పుకోదగ్గ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో లేకపోవడం ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఏమి చేయలేక ప్రచారంలో వెనకంజలో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ముందుగానే ప్రకటించడంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని బి ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా చేసిన సేవలను ప్రజలకు వివరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, వివరిస్తూ నియోజకవర్గాన్ని ఇప్పటికే రెండుసార్లు తిరిగి కాలనీ అధ్యక్షులను, యువకులను, మహిళలను, వృద్ధులను, పార్టీ సీనియర్ నాయకులను కలుస్తూ తాను గెలిచాక నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తా అని తెలుపుతూ ఇంటింటికి పాదయాత్ర చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు, పార్టీ నాయకులు, యువకులు, అందరూ బిఆర్ఎస్ పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీకి గడ్డు కాలమనే నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. పరమేశ్వర్ రెడ్డి కార్పొరేటర్ గా ఉన్నప్పుడు రామంతపూర్ డివిజన్ ని అసలు పట్టించుకోలేదని, ఇప్పుడు ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా పరమేశ్వర్ రెడ్డి సతీమణి కొనసాగుతున్న డివిజన్లో అనేక సమస్యలు ఉన్నాయని డివిజన్ సమస్యలనే తీర్చలేని వ్యక్తి ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను తీరుస్తాడా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నియోజకవర్గంలో కార్యకర్తలని నాయకుల్ని పట్టించుకోలేని పరమేశ్వర్ రెడ్డి ఇప్పుడు పట్టించుకుంటారా.? ఎప్పుడు కూడా కాప్రా సర్కిల్లో ఎలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ తరఫున చేయలేదని ఉప్పల్ సర్కిల్లో మాత్రమే తాను కార్యక్రమాలు చేసేవాడని పది డివిజన్లో ఉంటే ఒక్క డివిజన్ వరకే తాను కార్యక్రమాలు చేసుకుంటూ పోయాడు తప్ప కాప్రా సర్కిల్లో ఆరు డివిజన్లో కార్యక్రమాలు ఎప్పుడు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించాక ఉప్పల్ సర్కిల్ కంటే కాప్రా సర్కిల్లోనే ఎక్కువగా కార్యకర్తలని ప్రజల్ని కలుస్తూ తనకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చెప్పడం హాస్యస్పదంగా మారింది. నామినేషన్ సమయంలో కాప్రా లో అడ్డమీది కూలీలను ర్యాలీలో తీసుకువచ్చి డబ్బులు ఇవ్వలేదని మీడియా పరంగా చెప్పడం చూస్తుంటే నాయకులు ఏ విధంగా ఉన్నారో అర్థమైందని నామినేషన్ సమయంలో ర్యాలీలో పాల్గొన్న అడ్డమీది కూలీలకే డబ్బులు ఇవ్వని పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను అసలు పట్టించుకోరని సమస్యలను పట్టించుకుంటారా.? అని చర్చించుకోవడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేస్తారా.? అని చర్చించుకుంటున్నారు.

# గంగపుత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అయితేనే అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవానికి సార్థకత

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం
## దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్న మత్స్యకారులు
## ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాజకీయ అస్తిత్వం కోసం పోరాటం
## రాజ్యాధికారంలో క్రమంగా పుంజుకుంటున్న గంగపుత్రులు



**(తేజవ్యాస్ బెస్త - ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**

మత్స్యకారులంటే గంగపుత్రులు. గంగమ్మ బిడ్డలు. ఆ తల్లిని నమ్ముకుని బతుకున్నారు గనుకనే గంగపుత్రులుగా చిరస్థాయిగా నిలిచిపోయారు. వందల ఏళ్ల క్రితం నుంచే చేపలు పడుతూ జీవనం సాగించారు. ఉత్సవాలు, పండుగలు, శుభాకార్యాలు, జాతరులు, తిరనాలు, స్పోర్ట్స్ ఈవెంట్లలో నదుల్లో, చెరువుల్లో, సముద్రల్లో ప్రజల ప్రాణాలను రక్షించే వారు గంగపుత్రులు (జల్ క్షత్రియులు)గా గుర్తింపు పొందారు.

### సమాజం గౌరవించినా ప్రభుత్వాలకు పట్టింపులేదు..

సమాజంలోని తోటి ప్రజలు గంగపుత్రుల తెగువను, ధైర్యాన్ని, వృత్తి ధర్మాన్ని, సంకల్ప బలాన్ని కీర్తిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాసు మాత్రం ఆశించిన స్థాయిలో గుర్తించకపోవడం శోచనీయం. ఫలితంగా గంగపుత్రుల అభివృద్ధి ఆగిపోయి, సంక్షేమం అటుకెక్కుతోందని గంగపుత్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### రాజ్యాధికారం కోసం గంగపుత్రులు..

1997 నుంచి ఏటా నవంబర్ 21న అంతర్జాతీయ మత్స్యకార(గంగపుత్ర) దినోత్సవం జరుపుకుంటున్నారు.
ఈసారి అంతా ఎన్నికల్లో నిమగ్నమయ్యారు. అయినప్పటికీ చేపలు పట్టే కులస్తులు గంగపుత్రులు, స్థానిక సంఘాలు, మత్స్య సహకార సంఘాల్లో జెండా ఎగరేసి తమ ఉనికిని చాటుకుంటున్నారు. తరతరాలుగా వెనుకబడుతున్న సాంప్రదాయక మత్స్యకారులైన తమను ఏ పార్టీ సరైన రీతిలో గౌరవించడం లేదని ఆ కులస్తులు వాపోతున్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక జనాభా..



తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక జనాభా ఉండే తమ వర్గానికి, ప్రత్యేక పథకాలు అంటూ ఏమీ లేవని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందాలని, తమకు మంచి వైద్య సౌకర్యాలు కావాలని, పల్లెల్లో బతుకు విధానం ఇబ్బందికరంగా మారిందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### విద్య, ఉద్యోగం సహా రాజ్యాధికారమే లక్ష్యం..

ప్రభుత్వాలు ఏవైనా మత్స్యకార సామాజికవర్గానికి నాణ్యమైన విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు వైద్య సదుపాయాలు అందించాలన్నారు. ఇదే సమయంలో రాజకీయ సాధికారత కల్పించాలని గంగపుత్రులు డిమాండ్ చేస్తున్నారు. జనాభాలో తమ వాటాగా రాజకీయ పదవులను కట్టబెట్టాలంటున్నారు. బీసీ-ఏ గ్రూపులో ఉన్న తమ కులం నుంచి ఈసారి మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పోరేషన్ ఛైర్మన్ల పదవులు ఇవ్వాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

### దోపిడీకి గురవుతున్న గంగపుత్రులు..

ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ సాధికారత లేక గంగపుత్రులు ప్రభుత్వాలు, పెట్టుబడి వర్గాల చేత విపరీతమైన దోపిడీకి గురవుతున్నారని, అన్ని రకాలుగా అణచివేతకు గురవుతున్నారని ఆవేదన తెలిపారు. ఫలితంగా ఆర్థిక అసమానతలు హెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కేవలం ఓటర్లుగా మిగిలిపోవద్దు..

సనాతన సాంప్రదాయ మత్స్యకారులు గంగపుత్రులు తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా 70 లక్షల వరకు ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్నా రాజకీయంగా తీవ్రంగా నష్టపోయారు. ఎన్నికల్లో ఎవరో నిలబడితే వారికి ప్రచారం చేయడం, ఓట్లేసే మర యంత్రాలుగా మారకూడదని ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారు. ప్రధాన పార్టీల్లో అసెంబ్లీ, లోక్ సభ టిక్కెట్లు తీసుకుని ఎన్నికల్లో గెలవాలని భావిస్తున్నారు. రాజకీయంగా తాము చైతన్యం అవుతున్నామని, ఇకపై వచ్చే అన్ని ఎన్నికల్లో పంచాయితీ నుంచి పార్లమెంట్ వరకు పోటీ చేస్తామని అంటున్నారు.

### తెలంగాణ, ఏపీల్లో రాజకీయ చాణక్యత..

ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు, కరీంనగర్ నుంచి హైదరాబాద్ వరకు, హైదరాబాద్ నుంచి మహబూబ్ నగర్ వరకు తెలంగాణలో, కృష్ణా నుంచి కర్నూలు వరకు, విజయవాడ నుంచి విశాఖపట్నం వరకు, రాజమండ్రి నుంచి విజయనగరం వరకు గంగపుత్రులు రాజకీయంగా చైతన్యం ప్రదర్శించాలని, అంతటా జాగృతం కావాలని భావిస్తున్నారు.
విజయవాడ నుంచి తిరుపతి, కడప, నెల్లూరు, చిత్తూరు, పీలేరు వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గంగపుత్రులంతా రాజకీయ క్షేత్రంలోకి రావాలని, ప్రజాప్రతినిధులుగా రూపాంతరం చెందాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు.

# గ్రామ ప్రజలు వలసలు పోకుండా నివారణ చర్యలు తీసుకోవాలి

**కౌతాళం** ప్రతి రైతు గ్రామ ప్రజలు ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోవాలని వలసలు పోకుండా మండల కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో పనిచేసే రిజిస్టర్ నమోదు చేసుకోవాలని సంస్థ సభ్యులకు సురేంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం సచివాలయంలో సామాజిక తనిఖీ గ్రామ సభలో ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, గ్రామ సర్పంచ్ పాల్ దినకర్,పంచాయతి కార్యదర్శి ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారుల నిర్మల హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సామాజిక తనిఖీ గ్రామ సభలో 15వ విడుదల తనిఖీలు జరిగాయని 2022 , 2023 ,16వ విడత సామాజిక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి సామాజిక సేవ పథకంలో పని కీ వెళ్ళే వారు రెండు ఫోటోలను అప్లోడ్ చేసుకోవాల్సిందిగా కోరారు.

1100 జాబ్ కార్డు ఉండగా 800 మంది సభ్యులు మాత్రమే ఉపాధి హామీ పనికి వెళ్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు ఉన్నవారు ఉపాధి హామీ సద్వినియం చేసుకోవాలని లేనిచో జాబ్ కార్డు ఇన్ యాక్టివ్గా అవుతుందని తెలిపారు. రామాంజనేయులు అనే రైతు ఉపాధి హామీ పనికి వెళ్లకుండానే వేతనం తీసుకున్నారని సామాజిక తనిఖీలు వెల్లడించారు. పొలాల్లో పనిచేసిన బోర్డులను తగిలించాలని వాటికయ్య ఖర్చు అధికారులు భరించాలని వారి నుండి ఉపాధి కూడా దొరుకుతుందని వీటి మీద చర్యలు తీసుకోవాలని అధికారులకు గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ సుచించారు. మీదట ఉపాధి హామీ పథకంలో వేతనాలు, మరియూ పని కల్పించటం కొరకు ఏదైనా సమస్యలు ఉన్నచో గ్రామ పంచాయతీలో ఫిర్యాదు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లింగన్న మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్‌ను గద్దె దించాలి

**- కాంగ్రెస్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి శ్రీనివాస్**

**పెద్దపల్లి** తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని గద్దె దించి బంగాళాఖాతంలో పడేసి ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని ఏఐసీసీ పెద్దపల్లి పార్లమెంట్ మీడియా ఇంచార్జి కల్వల శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం నిర్మాణం పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు దోపిడీ చేసిందని, ప్రాజెక్టుకు మనుగడ లేదని కేంద్ర డ్యామ్ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అందర్నీ అరెస్టు చేసిన బిజెపి ప్రభుత్వం కేసీఆర్ కూతురు కవితను అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. లిక్కర్ కుంభకోణంలో కవిత అరెస్టు కాకుండా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను కేసీఆర్ మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు.

దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళిత ముఖ్యమంత్రి హామీలను తుంగలో తొక్కి దళితులకు కేసిఆర్ తీరని అన్యాయం చేశాడని మండిపడ్డారు. దళితబంధు పేరుతో కొత్త నాటకానికి తెరలేపి దళితులను మోసం చేశాడని ధ్వజమెత్తారు. దళితులను కాకుండా గిరిజనులను కూడా మోసం చేశాడని పోడు భూముల పట్టాలు ఇస్తామని చెప్పి అటవీ భూములను స్వాధీనం చేసుకుని వారి హక్కులను కాలరాసి గిరిజనులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన వారిపై కేసులు నమోదు చేయించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఎస్ కె అక్బర్ అలీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మోటం రవీందర్, బొంపల్లి ఎంపీటీసీ ఎడెల్లి శంకరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఓర్రే అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల సమస్య తలెత్తలేదు

**రంగారెడ్డి** రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ లోని నెమలి నగర్, నెక్నాంపూర్, పుప్పాలగూడ, అల్కాపూర్ టౌన్షిప్ లో బీఆర్ఎస్ అభ్యర్థి టీ ప్రకాష్ గౌడ్ రోడ్ షో నిర్వహించారు. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేశాను,రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వండి. ముస్లిం మైనార్టీల ఓట్లన్నీ బీఆర్ఎస్ పార్టీకే. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నిత్యం రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేశాను. తెలంగాణ లో కేసీఆర్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఒక్కసారి కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తలేదని అన్నారు. హిందువులు, ముస్లిం లు ప్రశాంత వాతావరణం లో బతుకున్నారు. ప్రశాంత హైదరాబాద్ ను కోరుకుంటున్న వారందరూ బీఆర్ఎస్ కే మద్దతు ఇస్తారని అయన అన్నారు.

# గాలి దుమారానికి కూలిన టెంట్లు

**- బీఎస్పీ కార్యకర్తలుకు గాయాలు**

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో బైపాస్ రోడ్ లో బహుజన సమాజ్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో టెంట్లు కూలడంతో దాదాపు 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని పోలీసు వాహనాల్లో హాస్పిటల్ కు తరలించారు.
వేములవాడ, బీఎస్పీ అభ్యర్థి డా.గోలి మోహన్ మాట్లాడుతున్న సమయంలో టెంట్లు కూలాయి. మహిళలు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు

# అక్రమంగా పగలు ఎర్రమట్టి - అర్ధరాత్రి ఇసుక రవాణా

**- అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని జనసేన డిమాండ్**



**గోనెగండ్ల** అక్రమ ఇసుక ఎర్రమట్టి తవ్వకాలు యదేచ్ఛగా రవాణా చేస్తున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకొని వారికి అడ్డుకట్ట వేయడం లేదని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు, జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజక వర్గ ఇంఛార్జి రేఖగౌడ్ ఆదేశాల మేరకు గోనెగండ్ల జనసేన పార్టీ నాయకులు తహశీల్దార్ వేణు గోపాల్ కు వినతి పత్రం అందజేశారు, అనంతరం నాయకులు గానిగ బాషా మాట్లాడుతూ గత నెల రోజులుగా గోనెగండ్ల పరిధిలోని బాపురం కొండల్లో పట్టపగలు ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ హంద్రీనది వంకలో అర్ధరాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు, సామాన్యులకు అందని ఖరీదైన ఇసుక కొందరికి సంప్రదిస్తే అందడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు, అధికారుల అనుమతులు లేకుండానే కొండ ప్రాంతాలను ఇష్ట రాజ్యాంగ త్రవ్వకాలు జరిపి గోనెగండ్ల నుంచి చుట్టూ పరిసర గ్రామాలకు ఎర్రమట్టిని యదేచ్ఛగా రవాణా చేస్తున్నారని తెలిపారు, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించేలా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల కనుసన్నల్లోనే ఇలా జరగడం దారుణమని ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక ఎర్రమట్టి తవ్వకాలను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు లేనిచో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఖాసిం సాహెబ్, మాలిక్, సుభాన్, వెంకటేష్, మల్లికార్జున, మునాఫ్,ఇబ్రహీం, లక్ష్మన్న, పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తున్నాం

**- కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు**



**పెద్దపల్లి** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం సిద్ధ రామయ్య ఆధ్వర్యంలో పక్కాగా అమలు చేస్తున్నామని కర్ణాటక కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ నాగరాజు స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడం లేదని చేస్తున్న దుష్ప్రచారాల ను ఆయన ఖండించారు. కర్ణాటకలో రోల్ మోడల్ గా పథకాలు అమలు చేస్తూ ప్రజల మనస్సులు గెలుచుకున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. తమ రాష్ట్రానికి వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలే వివరిస్తారని తెలిపారు. అక్కడి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను తెలంగాణకు తరలించి కాంగ్రెస్ పై అబద్ధ ప్రచారాలు చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని 6 గ్యారంటీలతో పాటు మేనిఫెస్టో అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో యాదవ సంఘం నాయకులు తమ్మడబోయిన ఓదెలు యాదవ్, సందనవేన రాజేందర్ యాదవ్, గుండేటి ఐలయ్య యాదవ్, కొమ్ము సంపత్ యాదవ్, మారం మల్లేష్ యాదవ్, రాజం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకోవాలని సీఎం ఆదేశం





**విశాఖపట్నం** విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్లో మత్స్యకారుల బోట్లు దగ్ధమైన ఘటనపై సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డిగ్ర్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికి తీయాలని ఆదేశించారు. మంత్రి సీదిరి అప్పలరాజును ఘటనాస్థలానికి వెళ్లాలని ఆదేశించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని, తగిన విధంగా వారికి సహాయం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.మరోవైపు, .ఫిషింగ్ హార్బర్ వద్ద మస్త్యకారుల కుటుంబాలు ఆందోళనకు దిగాయి. తమకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసాయి. సంఘటన స్థలానికి ముఖ్యమంత్రి చేరుకొని ఘటనా తీరు పరిశీలించాలని తమకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసాయి. పోలీసులు అగ్నిప్రమాదం పై విచారణ వేగవంతం చేసారు. అగ్ని ప్రమాదానికి కారణమని భావిస్తున్న ఓ వ్యక్తి కోసం గాలిస్తున్నారు.

# గ్రంథాలయాలు జ్ఞాన నిలయాలు

## - గ్రంథాలయ వారోత్సవాల ముగింపు



**బద్వేలు**యన్.జి.ఒ హోం నందు సోమవారం 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉత్సవ కార్యక్రమం లైబ్రేరియన్ వి.లక్ష్మిదేవి ఆధ్వర్యాన ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి సభ నిర్వహణ వహించగా ముఖ్య అతిథులు గా యోగివేమన యూనివర్శిటీ కౌన్సిల్ సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు,34 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి పి.ఉమ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, రిటైర్డ్ డిప్యూటి సివిల్ సర్జన్ డా.మీనాక్షి రెడ్డి, మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు,ఆవాజ్ కమిటీ అధ్యక్షులు యస్.ఎ. సత్తార్ హాజరై మొదటగా జాతీయ గ్రంథాలయ ఫౌండర్ యస్.ఆర్ రంగనాథన్, రాష్ట్ర పబ్లిక్ గ్రంథాలయాల వ్యవస్థాపకులు అద్దంకి వెంకటరమణయ్య గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు వ్యక్తిని మేధోశక్తి గా మార్చి సమాజానికి దేశ అభ్యుదయానికి.. అభివృద్ధికి మూల స్తంభాలు అన్నారు.బద్వేలు గ్రంథాలయానికి తన సహాయంగా రక్షిత వాటర్ ఫిల్టర్ ను అందిస్తానన్నారు. అలాగే గ్రంథాలయ శాశ్వత భవనం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బద్వేల్ గ్రంథాలయానికి శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బా రెడ్డి ప్రసంగిస్తూ గ్రంథాలయాలలో చదివిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహనీయులు ప్రపంచ మేధావులుగా గుర్తింపు పొందారు. కావున గ్రంథాలయాల ప్రాముఖ్యత చాలా గొప్పది అన్నారు. గానుగపెంట హనుమంతరావు ప్రసంగిస్తూ ఆయా దేవాలయల్లో కొన్ని వర్గాల ప్రజలు మాత్రమే వెళ్లి భక్తి జ్ఞానాన్ని నేర్చుకొంటారు. కానీ గ్రంథాలయాల్లో అందరూ పుస్తక పఠనం చేసి జ్ఞాన సముపార్జన చేసుకుంటారు. గ్రంథాలయాలు జ్ఞాన నిలయాలు అన్నారు.అనంతరం ముఖ్య అతిథులు పదిమందికి దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ మహబూబ్ సాహెబ్,లెక్చరర్ రవి,మహిళా స్పోక్స్ పర్సన్ పి.కృష్ణవేణి, పెన్షనర్ల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య,కోశాధికారి గంగయ్య, మరియు యు.రమణయ్య, డి.వై.యఫ్.ఐ కార్యదర్శి జి.నాగార్జున, అన్వర్ భాష,మహీర్, డి.బి.యఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. సభను జయప్రదం చేసిన అందరికీ లైబ్రేరియన్ లక్ష్మీదేవి కృతజ్ఞతలు తెలియచేశారు.

# అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలి...

## - ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన అంగన్వాడీలు



**పత్తికొండ** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.కార్యక్రమానుద్దేశించి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, అధ్యక్షులు కార్యదర్శులు గోపాల్ కాశీ విశ్వనాథ అంగనవాడి యూనియన్ నాయకురాళ్లు కాంతమ్మ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాచుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలకు పెంచాలని, పెన్షన్స్ సౌకర్యం చివరి జీతంలో 50 శాతం ఇవ్వాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలన్నారు.సూపర్వైజర్ ప్రమోషన్‌కు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీసులో చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, వేతనంతో కూడిన లీవ్ సౌకర్యం కల్పించాలని, మెనూ ఛార్జీలను పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు ఇవ్వాలని, ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు నాయకులు పాల్గొన్నారు

# ములుగులో కాంగ్రెస్‌ను ఓడించాలి

## - బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి

**తాడ్వాయి** తాను వ్యక్తిగతంగా ఆస్తులు పెంచుకునేందుకు రాలేదని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చినట్లు బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు నియోజకవర్గంలో ప్రతి పల్లె అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో కొత్తూరు కాలువపెల్లి, కమారం , లింగాల,బానదల బిక్షంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతికి ప్రజలు బతుకమ్మలతో, మంగళ హారతులతో ఆహ్వానం పలికి బ్రహ్మరథం పట్టారు. ములుగు ఎమ్మెల్యేగా మా జ్యోతక్క గెలవాలంటూ పుష్పాభిషేకం నిర్వహిస్తూ గ్రామాల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ మన ములుగు నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంగా ఉన్న కాంగ్రెస్ ను బొందపెట్టి బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలన్నారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ పాలనలో చాలా మోసపోయి అరిగోసలు పడ్డామని అన్నారు. మనం పడ్డ కష్టాలను చూసి చలించిన తెలంగాణ జాతిపిత మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసిన ఫలితమే తెలంగాణ వచ్చిందన్నారు. ఆయన కష్టం తోనే మన కష్టాలు తీరుతున్నాయన్నారు. రాష్ట్రంలో మూడోసారి అధికారం చేపట్టేది బీఆర్ఎస్ పార్టీనే అని, ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడితేనే పక్కా ఇండ్లు వస్తాయని, అభివృద్ధి జరుగుతుందన్నారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మన నియోజకవర్గానికి 5000 ఇండ్లు సాంక్షన్ అయ్యాయని, అదనంగా 4000 ఇండ్లు మంజూరు చేయించి ప్రతి పూరిగుడిసె, పెంకుటిల్లును పక్కా ఇల్లుగా మారుస్తా అని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని 93 లక్షల తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి ఎల్ఐసి పాలసీ ద్వారా 5 లక్షల రూపాయల రైతు బీమా ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించానున్నారని చెప్పారు. గిరిజనేతరులకు పోడు పట్టాలతో పాటు అసైన్డ్ భూము లపై రైతులకు పూర్తి హక్కులు కల్పించేందుకు మేనిఫెస్టోలో ఈ అంశాన్ని పొందుపరిచినట్లు వెల్లడించారు. రాబోయే మన ప్రభుత్వంలో రూ.400 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు ?3,000 జీవన భృతి కల్పించనున్నట్లు చెప్పారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఆమె కోరారు.

# స్లాబ్ కూలి ఇద్దరుమృతి

## పలువురికి గాయాలు



**రంగారెడ్డి**రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని సురాంగల్ గ్రామ రెవెన్యూ లో నిర్మాణంలో ఫస్ట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ అకాడమి సంస్థకి చెందిన కన్స్ట్రక్షన్ స్లాబ్ ఒక్కసారిగా కూలిపోయింది. పలువురు కూలీలు దాని కింద చిక్కుకుపోయారు. మొత్తం 14 మంది కూలీలు పని చేస్తుండగా, 10 మందికి గాయాలు అయ్యాయి. వారిని చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.శిథిలాల కింద ద్ర ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం, బీహార్ కు చెందిన బబ్లు, పశ్చిమ

# బీజేపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు

## - జిల్లాలోని మాదిగలు అందరూ కమలం గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి

## - కనక ప్రమోద్ మాదిగ




**నిజామాబాద్** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి , విహెచ్పిఎస్ , ఎంఎంఎస్ , ప్రజాస్వామిక వాదులు అందరూ బీజేపీకి అండగా నిలబడి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.ఈ పత్రిక సమావేశంలో ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ" 75 యేండ్ల మాదిగల కల, 30 యేండ్ల ప్రత్యక్ష మాదిగల ఉద్యమ కల అయిన వర్గీకరణ బీజేపీ ఆధ్వర్యంలో నెరవేరబోతుందాని, ఈ విషయాన్ని జిల్లాలోని మాదిగలు అందరూ గమనించాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.ఈ నెల 11 నాడు లక్షలాది మందితో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు భారత దేశ ప్రధాని గౌ. నరేంద్ర మోడీ గారు వచ్చిన విషయం అందరికి తెలిసిందే. అలాగే ఈ నెల 18 నాడు జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ సమావేశానికి భారత్ దేశ హోమ్ శాఖ మత్యులు గౌ. అమిత్ షా గారు కూడా రావడం జరిగింది. ఈ సమావేశాలలో మనకు భారత దేశ అత్యుత్తమ నాయకులు ఇద్దరు మన లక్ష్యం అయిన వర్గీకరణ మీద స్పష్టమైన వైఖరి తెలియచేయడం జరిగింది. ఈ వచ్చే పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు పేట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మాదిగలు గత 30 ఏండ్లుగా మాదిగల భవిష్యత్తు కోసం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం జరుగుతుందని, ఇప్పుడు ఆ ఉద్యమం చివరి మెట్టు మీద ఉందాని తెలియచేయడం జరిగింది.వర్గీకరణ విషయంలో కాంగ్రెస్, భారాస పార్టీలు మాదిగలను అత్యంత ఘోరంగా మోసం చేశాయని, ఆ రెండు పార్టీలకు మాదిగలు అస్సలు ఓట్లు వెయ్యద్దోని పిలుపునివ్వడం జరిగింది. మాదిగల భవిష్యత్తు కోసం మంద కృష్ణ మాదిగ గారు తప్ప ఏ నాయకుడు ఆలోచించలేదాని, ఆయన ఏ పార్టీ వ్యక్తిని కాదని, గత 30 ఏండ్లుగా మాదిగల భవిష్యత్తు కోసం మాత్రమే పోరాడుతున్నాడని, ఆయన వొంటి మీద నల్ల ఖండువా మారిన చరిత్ర లేదని, భవిష్యత్తులో కూడా మారదని తెలియచేయడం జరిగింది. ఆయన లక్ష్యం మాదిగల భవిష్యత్తు అని, ఆయన చివరి అంకం వరకు మాదిగ, సబ్బండ కులాల హక్కుల కోసమే పోరాడుతాడాని తెలియచేయడం జరిగింది.కేసిఆర్ గారు అన్ని సమస్యల మీద ఢిల్లీ వెళ్లి మాట్లాడాడు కానీ 30 ఏండ్లుగా ఆయన కళ్ళ ముందు జరుగుతున్న వర్గీకరణ ఉద్యమం గురించి ఏనాడూ కూడా ఢిల్లీలో పోరాడిన చరిత్ర లేదని తెలియచేయడం జరిగింది. అలాగే కాంగ్రెస్ 10 యేండ్లు అధికారంలో ఉండి కూడా వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేసిందని అలాగే ప్రతిపక్షంలో 10 యేండ్లు ఉండి కూడా ఒక్కనాడు కేంద్ర ప్రభుత్వానికి వర్గీకరణ బిల్లు పెట్టాలని ఒక లేఖ రాయలేదని విమర్శించడం జరిగింది. కానీ బీజేపీ అగ్ర నాయకత్వం, అందులో ఈ దేశ ప్రధాని గౌ. నరేంద్ర మోడీ గారు మా మాదిగల విశ్వరూప మహాసభకు వచ్చి వర్గీకరణ చేసి మాదిగల లక్ష్యాన్ని నెరవేర్చుతామని హామీ ఇవ్వడం జరిగింది. అందుకే జిల్లాలోని మాదిగలు, వర్గీకరణను స్వాగతించే ప్రజాస్వామిక వాదులు అందరూ బీజేపీ పార్టీకి అండగా ఉండి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్, ఆకారం రమేష్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు శ్రీ రాములు, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప, ఎం ఎస్ పి జాతీయ నాయకులు గంగాధర్, ఎమ్మెస్ పి టౌన్ నాయకులు ఖదీర్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు శేకర్, యాదగిరి, ఎమ్మార్పీఎస్ బోధన్ నియోజకవర్గ నాయకులు నరేష్, జీవన్, మోహన్, సంజీవ్, సాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చర్చకు సిద్ధం

## - కిషన్ రెడ్డికి కాలేరు సవాల్

**హైదరాబాద్** అంబర్పేట అభివృద్ధిపై వీలైతే కిషన్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నారా అని అంబర్పేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సవాల్ విసిరారు. నియోజకవర్గంలోని చే నెంబర్ చౌరస్తా, మహంకాళి టెంపుల్, నింబోలి అడ్డా మహంకాళి టెంపుల్ ఎక్కడైనా సరే చర్చిద్దాం అని చెప్పారు. ప్రచారంలో భాగంగా ఈరోజు బాగ్ అంబర్ పేట లోని బతుకమ్మకుంట, నందనవనం, శారద నగర్ తదితర కాలనీలలో ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తాను చేసిన అభివృద్ధి పనులను వివరించి ఓటు అడిగారు. నందనవనం కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్లు ఎక్కడకు వెళ్లిన పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పడుతున్నారని అభివృద్ధిని చూసి ఓటు వేస్తామని చెప్పారని ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం నర్సింగ్ రావు మృతి



**హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రం నర్సింగ్ రావు సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో హైదరాబాద్ లో మృతి చెందారు.ముప్పై ఏళ్ళుగా ఈనాడు దినపత్రికలో లోకల్ రిపోర్టర్ గా పనిచేస్తున్న నర్సింగ్ రావు జర్నలిస్టు ఫెడరేషన్ వ్యవస్థాపకుల్లో ప్రధాన పాత్ర వహించారు. సంఘం తరపున తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ కు నర్సింగ్ రావు గారు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గా పని చేశాం. అంతకుముందు హైదరాబాద్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యదర్శి గా పని చేశారు.

సంఘం బాధ్యుడిని జర్నలిస్టుల సమస్యలపై చిత్త శుద్ధితో, అంకిత భావంతో నిస్వార్థంగా పని చేశారు. వృత్తి పట్ల కూడా అంకితభావంతో పనిచేశారు. గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్నారు. నిరంతరం మెడిసిన్ వాడుతూ అప్పుడప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నాడు. నాలుగు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరి ఆదివారం రాత్రి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చాడు. సోమవారం తెల్లవారుజామున హఠాత్తుగా మృతి చెందారు. నర్సింగ్ రావు కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నర్సింగ్ రావు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలియజేస్తూ? ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. నర్సింగ్ రావు సంఘానికి చేసిన సేవలు మరువలేనివి. ఆయన మరణం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కు తీరని లోటని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య పేర్కొన్నారు.

# పరాయి వాళ్ళ పెత్తనం మనకెందుకు

## - బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్** నగరంలోని 38 వ డివిజన్ అరుంధతి నగర్ కాలోని దుబ్బ నుంచి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నగరం లో బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్తు లు లోకల్ వారు కాదన్నారు. నగరం లో అభివృద్ధి శూన్యం అన్నారు. పరాయి వాళ్ళ పెత్తనం మనకెందుకు అని ప్రశ్నించారు. నగరంలో నేను ఎన్నో సంవత్సరాలనుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ కార్యక్రమాలు చేస్తూ ఎన్నో దేవాలయాల అభివృద్ధి కి సహకరించానని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అవినీతి తారాస్థాయి కి చేరింది. కుటుంబ పాలనా పోవాలంటే బీజేపీ కి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పలుపంచుకుంటాన్నారు. నగరంలో ఏన్నో సమస్యలు పేరుకుపోయాయి. 2014 లో డబుల్ బెడ్ రూమ్ లు అందచేస్తామని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వలేదు. పేదవారి సమస్యలను ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనాడూ పట్టించుకోలేదు. బీజేపీ మేనిఫెస్టో వచ్చాక ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. ఈ సారి బీజేపీ అభ్యర్థులని గెలిపిస్తామనే నమ్మకం ప్రజల్లో కల్గింది అన్నారు. 10సంవత్సరాల పాలనా లో నిరుద్యోగ సమస్యలు పట్టించుకోలేదరు. బీజేపీ ప్రభుత్వం గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెండా ఎగరేస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్తులు టూరిస్ట్ నాయకులని అన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులుఅయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గడ్డం రాజు, శ్రీరామ్,కొండా ఆశన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,కరిపే గణేష్, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు బీఆర్ ఎస్ తోనే సాధ్యమవుతుంది



**బోధన్** ప్రభుత్వ పథకాలు అమలు చేసె సత్తా బిఆర్ ఎస్ పార్టీకి మాత్రమె ఉందని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా అన్నారు. బోధన్ పట్టణంలోని రాకాసిపేడ్, పాండుఫారం ప్రాంతాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండుచోట్ల జరిగిన కార్నర్ మీటింగ్ లకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేస్తూ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజల బాగోగులు తెలిసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించబోతున్నారని వెల్లడించారు. బోధన్ లో సైతం కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే షకీల్ అమీర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకొని పోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు 30వ తేదీన జరిగే పోలింగ్ రోజు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, నాయకులు తోకల గంగారెడ్డి, గంగాధర్ గౌడ్, రామకృష్ణ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బద్వేలు శివాలయాలు

**బద్వేలు** కార్తిక మాసం సందర్భంగా రెండవ సోమవారం బద్వేల్ లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ముఖ్యంగా రూప రామ్ పేట శివాలయం భక్తులతో తెల్లవారుజాము నుండే రాకపోకలు మొదలయ్యాయి వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయం ఎంతో ప్రసిద్ధి చెందింది ఆలయానికి భక్తుల రాక సందర్భంగా దేవాదాయ శాఖ ముందస్తు చర్యలు తీసుకుంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు ప్రముఖులు శివాలయాన్ని దర్శించుకున్నారు ఎంతో భక్తితో శివపార్వతులకు పూజలు చేశారు పురాతన ఆలయం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున రావడం జరిగింది రూపా రామ్ పేట శివాలయానికి బద్వేల్ లోనే ఎంతో ప్రత్యేకత ఉంది ఈ ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది కాగా గోపవరం తాసిల్దార్ దామోదర్ రెడ్డి శివాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ నిర్వాహకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు కాగా వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం లో కొండమీద ఈ శివాలయం ఉంది

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26,000/- ఇవ్వాలి

## - సమస్యల పరిష్కారానికై సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా

**బద్వేలు** బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఓ కి సమ్మె నోటీసును అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ అంగన్వాడి,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం ,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని , కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని,అటువంటి వర్కర్లకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- రూ, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 05 లక్షలు వేతనం లో సగం పెన్షన్ ఇవ్వాలని ,మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలను పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని, అంగన్వాడి వర్కర్లను ఎఫ్ఆర్ఎస్ విధానం నుండి మినహాయించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని,

హెల్పర్లకు ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామన్న ముఖ్యమంత్రి గారి మాటను నిలబెట్టుకోవాలని, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బద్వేల్ ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోయిన అంగన్వాడీ వర్కర్స్ యొక్క వేతనాలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, నూతన పోషన్ ట్రాకర్ యాప్ ను రద్దు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య, విద్య, పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో-కన్వీనర్ పి.సి కొండయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం షరీఫ్, పట్టణ నాయకులు సురేంద్ర,బాల గుర్రయ్య, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గౌతమి, పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మ, అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషిని ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు సత్యవతి, కళావతి, విజయమ్మ, తులసమ్మ, వెంకట నరసమ్మ, వసంతమ్మ, శ్రీలత, లీలావతి, కళావతి, కృష్ణవేణి, ప్రవీణ, ఉమాదేవి, లక్ష్మి నరసమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేస్తున్న కాంగ్రెస్ మేనియా

కర్ణాటక పాలన గురించి చెప్పటం ద్వారా అక్కడ ఎన్నికల తరువాత చోటు చేసుకున్న సీఎం సీటు పోరాటం వాళ్లకు గుర్తుకు వస్తోందని గులాబీ నేతలు చెబుతున్నారు.

### సర్వేలతో అలెర్ట్

కేసీఆర్ చేయించిన సర్వేల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయమని తేలిందని పార్టీ నేతల సమాచారం. ప్రచారం చేస్తున్నట్లుగా 90 సీట్లు రాకపోయినా 75 సీట్లు ఖాయమని ఇప్పటికీ ధీమాగా చెబుతున్నారు. తెలంగాణలో ఎన్నికలు ప్రస్తుతం 'కేసీఆర్‌ను గెలిపించాలి కేసీఆర్‌ను ఓడించాలి అనే అంశం పైనే జరుగుతున్నట్లుగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సంక్షేమం ముఖ్య నేతల ప్రచారం ప్రజలను ఆకట్టుకోవటం లేదనేది వారి విశ్లేషణ. అయితే, పదేళ్ల పాలన కుటుంబ పాలన ఆరోపణలతో సహజంగా కనిపిస్తున్న వ్యతిరేకత కాంగ్రెస్ తమ అనుకూలతగా భావిస్తోందని చెబుతున్నారు.

### బీఆర్ఎస్ అభ్యర్థులపై వ్యతిరేకత

ఇక బీఆర్ఎస్‌లో ప్రభుత్వంకన్నా ఆ పార్టీ అభ్యర్థులపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. రెండుమూడుసార్లు గెలిచిన అభ్యర్థులు నియోజకవర్గాల్లో అరాచకాలు చేస్తున్నారు. కిందిస్థాయి నేతల అరాచకాలను ప్రోత్సహిస్తున్నారు. కబ్జాలు, బెదిరింపులు, అక్రమ కేసులు, పథకాల్లో వివక్ష, కమీషన్ ఇలా అనేకం పెరిగాయి. స్వయంగా కేసీఆర్ దళితబంధులో 30 శాతం కమీషన్ తీసుకుంటున్నట్లు ప్రకటించడం కాంగ్రెస్‌కు బలంగా మారింది. కమీషన్ ప్రభుత్వం అంటూ హస్తం నేతల ప్రచారం చేస్తున్నారు.

### పుంజుకున్న బీజేపీ

ఇక తెలంగాణలో గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ బాగా పుంజుకుంది. ఈ పార్టీ ప్రధానంగా బీఆర్ఎస్ ఓట్లనే చీలుస్తుందన్న విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గులాబీ నేతలు కూడా ఇదే విషయంలో టెన్షన పడుతున్నారు. బీజేపీ%--%బీఆర్ఎస్ ఒక్కటే అన్న భావన కాంగ్రెస్‌కు కలిసి వస్తోందని అంటున్నారు. కుంగి కాళేశ్వరం, బుంగపడ్డ అన్నారం గులాబీ పార్టీకి మైనస్‌గా భావిస్తున్నారు. అందుకే కేసీఆర్ మూడు రోజులుగా ప్రచార సభల్లో ఆగ్రహంగా కనిపిస్తున్నారని నేతలు చెతున్నారు. తమ అభివృద్ధి గురించి ఎంత చెప్పినా నమ్మకపోవడం, విపక్షాల బలం పెరుగడం గులాబీ బాస్ హ్యాట్రిక్ సీఎం స్వప్నాన్ని చెదిరేలా చేస్తోంది.

# సీఎం జగన్ ఉదారత

విలువైన బోట్లు కూడా ఉన్నాయని చెబుతున్నారు. ఒక్కో బోటులో రూ. 5 లక్షలకు పైగా విలువ చేసే చేపలు కూడా దగ్ధమయ్యాయని అంటున్నారు. సీఎం జగన్ స్పందిస్తూ 'ప్రమాదంలో బోట్లు దగ్ధం కావడం మత్స్యకారుల జీవితాలకే పెద్ద దెబ్బ. ఇలాంటి పరిస్థితుల్లో వారి జీవితాలను నిలబెట్టాల్సిన అవసరం ఉంది. సాయం విషయంలో అత్యంత మానవతా దృక్పథంలో వ్యవహరించాలి. మానవత్వం అనే పదానికి అర్థం చెబుతూ మత్స్యకారుల జీవితాలను తిరిగి నిలబెట్టేలా ఈ సాయం ఉండాలి' అన్నారు.బోట్లకు బీమా లేదనో, లేదా మరో సాంకేతిక కారణాలనో చూపి మత్స్యకారుల జీవితాలను గాలికి వదిలేయడం సరికాదని అధికారులతో సీఎం జగన్ అన్నారు. దగ్ధమైన బోట్ల విలువలో 80 శాతం మేర పరిహారంగా ఇవ్వాలని, బాధితులు తిరిగి తమ జీవితాలను నిలబెట్టుకునేలా అండగా ఉండాలని ఆదేశించారు. ఇలాంటి కష్టం కాలంలోనే వారికి పూర్తి భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాద సమయాల్లో ఇబ్బంది లేకుండా ఇన్సూరెన్స్ చేయించుకునేలా మత్స్యకారులకు అధికారులు తగిన తోడ్పాటు అందించాలని సీఎం జగన్ సూచించారు. ఈ ప్రమాదంలో ఎంత నష్టం జరిగిందనే అంశంపై అధికారులు తుది నివేదిక సిద్ధం చేస్తున్నారని సీఎంఓ అధికారులు తెలిపారు. వైజాగ్ ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారుల బోట్లు దగ్ధమైన విషయం తెలిసిన వెంటనే సీఎం వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, కారణాలను వెలికి తీయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు పూర్తి భరోసా ఇవ్వాలని మంత్రి సీదిరి అప్పలరాజుకు సూచించారు.

# కేసీఆర్ చెప్పినట్లే తెలంగాణ నెంబర్ 1

వ్యాఖ్యలు చేశారు. నర్సాపూర్ ను చార్మినార్ జోన్ లో కలిపే అంశాన్ని కాంగ్రెస్ పరిగణనలోకి తీసుకుంటుంది. నర్సాపూర్ లాంబాడి సోదరుల అడ్డా అని, లాంబాడాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నర్సాపూర్ పరిధిలోని లంబాడా తండాల అభివృద్ధి కోసం రూ.100 కోట్ల ప్రత్యేక నిధులు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తామన్న సీఎం కేసీఆర్ బొందలగడ్డ తెలంగాణగా మార్చారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తానని చెప్పి తాగుబోతుల అడ్డాగా, రైతుల ఆత్మహత్యల్లో, నిరుద్యోగ సమస్యల్లో తెలంగాణను నెంబర్ వన్ చేశారంటూ సీఎం కేసీఆర్ పాలనను విమర్శించారు. అమ్ముడుపోయి కేసీఆర్ పంచన చేరిన వారిని అసెంబ్లీ గేటు తాకనివ్వద్దు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి కేకల రాజ్యం అని కేసీఆర్ అంటుండు మన లాంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చిన పార్టీ ఇందిరమ్మదేనన్నారు. తండాల్లో, మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. భూమి అంటే ఆత్మగౌరవం అని, 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంచిన రాజ్యం ఇందిరమ్మ రాజ్యం అని పేర్కొన్నారు. దళితులు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేశాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రాజ్యం ఇందిరమ్మ రాజ్యం. సాగునీటి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయానికి సాగునీరు అందించింది కాంగ్రెస్. స్థానిక సంస్థల్లో ఆదివాసీలకు రిజర్వేషన్లు కల్పించాం. ఇందిరమ్మ రాజ్యం లేకపోతే సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం అడుక్కు తినేదంటూ తీవ్ర వ్యాఖ్యలుచేశారు. సిద్దిపేటలో సింగిల్ విండో డైరెక్టర్ గా కేసీఆర్ కు అవకాశం ఇచ్చింది ఇందిరమ్మ రాజ్యం... కాంగ్రెస్ కాదా? అని రేవంత్ ప్రశ్నించారు.

### తిన్నింటి వాసాలు లెక్కబెట్టే వ్యక్తి కేసీఆర్

గతంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిన్ను నియమించిన సంజయ్ గాంధీ ఇందిరమ్మ కుమారుడు అనే సంగతి మరిచిపోయావా కేసీఆర్?. తిన్నింటి వాసాలు లెక్కబెట్టే కేసీఆర్ కు ప్రజలు బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో అరాచకం రాజ్యమేలుతోందని, రాచరిక పాలన సాగుతోందన్నారు. కేసీఆర్ పాపం పండింది, ఆయన పాలనకు కాలం చెల్లింది. కేసీఆర్ ను ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చేసింది. తెలంగాణలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేస్తాం, ఈ బాధ్యత తాను తీసుకుంటున్నారు.

# కాంగ్రెస్ పాలన బాగుంటే టీడీపీ పుట్టేదా.?

తీసుకొస్తామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారని, ఆమె పరిపాలనే బాగుండుంటే ఎన్టీఆర్ టీడీపీని ఎందుకు పెడతారని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ఆయన పార్టీ పెట్టి రూ.2 లకే కిలో బియ్యం అందించి పేదల కడుపు నింపారని గుర్తు చేశారు. రైతుల గుండెలు పగిలింది కాంగ్రెస్ హయాంలోనేనని విమర్శించారు.

### కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని చెబుతున్నారని, అది రద్దు చేస్తే మళ్లీ అధికారులు చుట్టూ తిరగాల్సి వస్తుందని కేసీఆర్ చెప్పారు. కొత్తగా 'భూమాత' పోర్టల్ తెస్తామని ఆ పార్టీ నేతలు అంటున్నారని, వారు అధికారంలోకి వస్తే జరిగేది భూమాతనా? లేక భూమేతనా? అని ప్రశ్నించారు. ధరణి బంద్ చేస్తే రైతు బంధు నిధులు ఎలా వస్తాయన్నారు. 'ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ సాధన కోసమే బీఆర్ఎస్ పుట్టింది. స్వరాష్ట్రం కోసం 15 ఏళ్ల పోరాటం చేసి అధిక సంఖ్యలో జైలు పాలయ్యారు. 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో 400 మందిని కాల్చి చంపారు. 2001లో మళ్లీ తెలంగాణ ఉద్యమం మొదలైంది. తెలంగాణ ఇస్తామని చెప్పి 2004లో పొత్తు పెట్టుకున్నారు. తెలంగాణ ఇవ్వకుండా 15 ఏళ్ల బాధపెట్టారు' అని కేసీఆర్ పేర్కొన్నారు. అనేక పోరాటాల తర్వాత కేంద్రం తెలంగాణ ప్రకటన వచ్చినా, తెలంగాణ ఇవ్వడానికి వారికి మనసు రాలేదు. సకల జనుల సమ్మె పేరుతో మలి ఉద్యమం చేస్తే తప్ప ప్రత్యేక తెలంగాణ కావాలన్న ప్రజల ఆకాంక్ష నెరవేరలేదు.

### ప్రజలు ఆలోచించాలి

చాలా సార్లు అవకాశం ఇచ్చినప్పుడు కాంగ్రెస్ వారు ఏం చేశారు.? అవకాశం ఇస్తే ఇంకా ఏం చేస్తారనే విషయాలను ప్రజలు ఆలోచించుకోవాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎన్నికలు రాగానే అందరూ చెప్పే మాటలు విని ఆగం కావొద్దని, విచక్షణతో ఎవరు మంచి చేస్తారో చూసి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏం చేసిందో మీ కళ్ల ముందే ఉందని అన్నారు. 'కాంగ్రెస్ హయాంలో మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎప్పుడైనా ఆలోచించిందా.?. ఇందిరమ్మ రాజ్యంలో ధనికుడు మరింత ధనవంతుడయ్యాడు. పేదోడు మరింత పేదవాడయ్యాడు.' అని కేసీఆర్ మండిపడ్డారు.

### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ హయాంలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాం. వృద్ధులు, వికలాంగులను దృష్టిలో ఉంచుకుని పింఛన్లు పెంచుకుంటూ పోయాం. మిషన్ భగీరథ, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, కంటి వెలుగు, రైతుబంధు, దళిత బంధు తెచ్చాం. సాగునీటి ప్రాజెక్టుల కారణంగా పొలాలు కళకళలాడుతున్నాయి. ఎటు చూసినా ధాన్యపు రాశులే కనిపిస్తున్నాయి.' అని వివరించారు. ఈ రోజు అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఆ అభివృద్ధి అలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ కే ఓటేసి గెలిపించాలని కోరారు.

# గవర్నర్ల తీరుపై అసహనం

ఏదీ తేల్చకుండా మూడేళ్లుగా ఎందుకు తాత్సారం చేస్తున్నారని తమిళనాడు గవర్నర్‌కు సుప్రీంకోర్టు సూటి ప్రశ్న వేసింది. తమిళనాడు మాత్రమే కాకుండా పంజాబ్, కేరళ గవర్నర్లపైనా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఇవే రకమైన ఆరోపణలు చేస్తుండటంపైనా సుప్రీంకోర్టు స్పందించింది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల గవర్నర్ల వ్యవహార శైలిపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పలు బిల్లులపై సంతకం చేయడంలో ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి తీవ్ర ఆలస్యం చేస్తున్నారని స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. 2020 లో తమిళనాడు అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లుపై ఏ నిర్ణయాన్ని తేల్చకుండా 3 ఏళ్లుగా ఎందుకు పెండింగ్‌లో ఉంచారని ప్రశ్నించింది. తెలంగాణ, పంజాబ్, కేరళ సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని ఆయా రాష్ట్రాల సర్కార్లు తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేస్తున్న క్రమంలో తమిళనాడు ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు గవర్నర్ల పని తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 2020 లో తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లును 3 ఏళ్ల తర్వాత గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోద ముద్ర కోసం పంపించగా ఆయన వాటిని వెనక్కి పంపించారు. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన స్టాలిన్ సర్కార్ గవర్నర్ ఆర్ఎన్ రవి బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా తాజాగా విచారణ జరిగింది. ఈ క్రమంలోనే శనివారం మళ్లీ అసెంబ్లీని సమావేశపరిచిన డీఎంకే సర్కార్ గవర్నర్ తిప్పి పంపిన 10 బిల్లుల్ని ఆమోదించింది. అనంతరం మళ్లీ వాటిని గవర్నర్‌కు పంపించింది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు అసెంబ్లీ మళ్లీ బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపిందని గుర్తించి ఆయన ఏం చేస్తారో చూద్దాం అంటూ తదుపరి విచారణను డిసెంబరు 1 వ తేదీకి వాయిదా వేసింది. తమిళనాడు అసెంబ్లీ పంపించిన 181 బిల్లుల్లో 162 బిల్లులకు గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదం తెలిపినట్లు కోర్టు తెలిపింది. విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు గవర్నర్ అధికారాల గురించి ప్రస్తావనను తీసుకువచ్చింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు మూడు ఆప్షన్స్ ఉంటాయని పేర్కొంది. గవర్నర్ వద్దకు వచ్చిన బిల్లులకు ఆమోదం తెలపడం తిప్పి పంపించడం లేదా రాష్ట్రపతికి పంపడం జరుగుతుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. నిబంధనల ప్రకారం గవర్నర్ పునఃపరిశీలన కోసం బిల్లుల్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపవచ్చని కోర్టు చెప్పింది. గతంలో గవర్నర్ వద్దకు వచ్చిన చాలా రోజుల తర్వాత నీట్ మినహాయింపు బిల్లును వెనక్కి పంపించారని అసెంబ్లీ మళ్లీ బిల్లును ఆమోదించిన తర్వాత మాత్రమే దాన్ని రాష్ట్రపతికి పంపించారని తమిళనాడు ప్రభుత్వం వాదించింది. ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం కోరుతూ వచ్చిన బిల్లుపైనా గవర్నర్ ఇదే వైఖరిని అవలంబించారని స్టాలిన్ సర్కార్ పేర్కొంది.

# విభజన హామీలు నెరవేర్చాల్సిందే

ఆంధ్రప్రదేశ్ కు జరిగిన నష్టం, చర్చించాల్సిన అంశాలను వివరించారు. విభజన హామీలు, 13వ షెడ్యూల్‌లోని సంస్థల అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగిందన్నారు. విభజన జరిగి పదేళ్లు కావొస్తున్నా చట్టంలో పేర్కొన్న అంశాలు అలానే ఉన్నాయని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని జగన్ చెప్పారు. అప్పుల్లో 58 శాతం ఏపీకి, 42 శాతం తెలంగాణకు కేటాయించారని, కానీ రెవెన్యూ పరంగా 58 శాతం తెలంగాణకు, 42 శాతం ఏపీకి వచ్చిందని వివరించారు. పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రం ఆదాయాలు ఏ రకంగా పెరుగుతాయని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా హామీని నెరవేర్చలేదని, పోలవరానికి నిధుల విడుదలలో సమస్యలున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలు కూడా రాలేదని, మరి విభజన కష్టాల నుంచి రాష్ట్రం ఏవిధంగా బయటకు వస్తుందని అడిగారు. పోలవరం, ప్రత్యేక హోదా అంశాలపై కూడా సమావేశంలో దృష్టిపెట్టాలన్నారు.ఆయన మాట్లాడుతూ.. 'విభజన వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే కదా విభజన చట్టంలో హామీలు ఇచ్చారు. హైదరాబాద్ రూపేణా పారిశ్రామిక, రోడ్డు రవాణా, విద్యా సంస్థల పరంగా ఇలా అన్నిరకాల మౌలిక సదుపాయాలను కోల్పోయాం. దీనివల్ల రాష్ట్రానికి రెవిన్యూ రూపంలో చాలా నష్టపోయాం. దీన్ని సర్దుబాటుచేస్తూ విభజన చట్టంలో ఆయా రంగాలకు సంబంధించి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు హామీలు ఇచ్చింది. విభజన చట్టంలో ఉన్న ఈ స్ఫూర్తి ఇప్పుడు అమల్లోకూడా కనిపించాల్సిన అవసరం ఉంది. ఇవి నెరవేరితే రాష్ట్రంలో పలు వసతులు సమకూరుతాయి. తద్వారా వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకుంటాయి. రెవెన్యూ పెరుతుంది. రాష్ట్రం పురోగమిస్తేనే దేశం కూడా పురోగమిస్తుంది' అని అన్నారు. 'ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ పట్ల కేంద్రం తప్పనిసరిగా ప్రత్యేకత చూపించాల్సిన అవసరం ఉంది. అప్పుడే విభజన నష్టాల నుంచి గట్టెక్కగలుగుతుంది. అధికార వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించాం. ఈ ప్రాంతాల మధ్య సమతుల్యమైన, సమగ్రమైన అభివృద్ధి మన బాధ్యత. మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమగ్రమైన సహకారం, సహాయం అవసరం. దీని కోసం సమావేశంలో కేంద్రాన్ని గట్టిగా కోరాలి' అని అధికారులకు సూచించారు.సీఎం ఇంకా మాట్లాడుతూ 'కొత్తగా సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీని కోరుతున్నాం. కచ్చితంగా ఇది వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలి. దుగ్గరాజపట్నం పోర్టు నిర్మాణంపై కేంద్రం హామీ ఇచ్చింది. వీటన్నింటికోసం దీనికోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. కడపలో స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం హామీ ఇచ్చింది. స్టీల్ ప్లాంటుకు సమీప ప్రాంతంలో ఎన్ఎండీసీ నుంచి గనుల కేటాయింపు చేయాలి. దీంతో ప్రతిపాదిత ఫ్యాక్టరీ నిర్మాణానికి మార్గం సులభతరం అవుతుంది. విశాఖపట్నం నుంచి రాయలసీమ ప్రాంతానికి అత్యంత వేగంగా నడిచే రైళ్లకోసం హై స్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది. విశాఖపట్నం %--% వయా కర్నూలు మీదుగా కడపకు అత్యంత వేగంగా నడిచే రైళ్లకోసం ఒత్తిడి తీసుకురావాలి. దీనివల్ల మూడు ప్రాంతాల మధ్య రాకపోకలు అత్యంత సులభతరం అవుతాయి' అని అన్నారు. 'విశాఖ రైల్వే జోన్‌అంశంపై కూడా దృష్టిపెట్టాలి, వైజాగ్, విజయవాడ, తిరుపతి ఎయిర్ పోర్టులను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా మారుస్తానన్నారు. విశాఖపట్నంలో నేవీ కార్యకలాపాల వల్ల పౌరవిమానాలకు తీవ్ర ఇబ్బంది వస్తోంది. దీంతో ఎయిర్ పోర్టును వేరే చోటకు బదిలీచేయాల్సిన అవసరం ఏర్పడింది. ప్రస్తుతం భోగాపురం ఎయిర్ పోర్టును నిర్మిస్తున్నారు. ఈ ఎయిర్ పోర్టుకు కనెక్టివిటీ చాలా ముఖ్యం. మంచి రహదారి ఏర్పాటుకు కేంద్రం ఇతోధికంగా సహాయం అందించాల్సిన అవసరం ఉంది. విశాఖ సిటీ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేసే రహదారి అంశంపై కేంద్రంతో జరుగుతున్న సమావేశంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి' అని సీఎం జగన్ అధికారులకు సూచించారు. 'భోగాపురం ఎయిర్ పోర్టుకు కూడా రాష్ట్ర ప్రభుత్వమే భూ సేకరణ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. విజయవాడ లాంటి ఎయిర్ పోర్టుల్లోనూ భూ సేకరణ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తోంది. విశాఖ మెట్రో రైలు అంశాన్నికూడా కొలిక్కి తీసుకురావాలి. ప్రైవేట్ డెవలపర్ 60 శాతం భరిస్తున్నందున, భూ సేకరణ సహా మిగిలిన 40 శాతం కేంద్రం భరించేలా గట్టిగా ఒత్తిడి తీసుకురావాలి. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన ఇంకా పెండింగ్‌లో ఉంది. దీని కోసం ఒత్తిడి తీసుకురావాలి. వివిధ బ్యాంకు ఖాతాల్లో ఉన్న ఉమ్మడి ఆస్తుల విభజనపై కూడా దృష్టిపెట్టాలి' అని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# కేటీఆర్ సీఎం అయితే హరీష్ రావు, కవిత ఔట్

కేటీఆర్ ముఖ్యమంత్రి అయితే హరీష్ రావు, కవితల పని ఔట్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లు వ్యవసాయంపైనే దృష్టి పెట్టానని, ఇకపై ఉద్యోగాల సంగతి చూస్తానని, తెలంగాణలో ఇకపై ఇల్లులేని వారే ఉండబోరని కేసీఆర్ చెప్పడంపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఇన్నాళ్లు భూములమ్మి, ప్రాజెక్టుల పేరుతో దోచుకోవడంపైనే దృష్టి పెట్టిన కేసీఆర్, ఇకపై ఉద్యోగుల సంగతి చూస్తాడట అంటూ ఎద్దేవా చేశారు ఇల్లు లేని వాళ్లే ఉండరంటే పేదలందరినీ తెలంగాణ నుండి పాకిస్తాన్ కు తరిమేస్తాడమో?" అంటూ ఎద్దేవా చేశారు.

కేంద్రం పెద్ద ఎత్తున ఆదిలాబాద్ జిల్లాకు నిధులిస్తుంటే కేసీఆర్ ప్రభుత్వం మాత్రం వాటిని దారి మళ్లిస్తోందని బండి సంజయ్ మండిపడ్డారు. ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించింది ప్రస్తుత ప్రభుత్వం అని మండిపడ్డారు. 50వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన చనాక కొరాట ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సాత్నాల ప్రాజెక్ట్‌పై చెక్ డ్యామ్‌లను నిర్మించడంలో కూడా విఫలమైందన్నారు. పోరాడేవాళ్లకు ఓట్లేసి గెలిపించకపోతే భవిష్యత్తులో ఏ పార్టీ కూడా పేదల పక్షాన కొట్లాడే అవకాశమే లేదన్నారు.

కులాల పేరుతో రాజకీయం చేసి ఓట్లు దండుకుని ఆ కులాలను మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దేనన్నారు. తెలంగాణలోని బీసీలన్నీ బీజేపీకే ఓటేయబోతున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తే సీఎం కాబోతున్నారు.

ఈ విషయం ఓటు చేసే సమయంలో ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు.కేసీఆర్ మనిషైతే ఆయన నిజమైన హిందువైతే ఒవైసీకి బొట్టుపెట్టి హనుమాన్ చాలీసా చదివించాలని సవాల్ విసిరారు. ఆదిలాబాద్ హిందువులకు నేను చెప్పేదొక్కటే ఆదిలాబాద్ యువకులారా, శివాజీ అవుతారా, బాబర్ అవుతారా తేల్చుకోవాల్సిందే భూకబ్జాదారులపై బుల్డోజర్లు దించే ప్రభుత్వం కావాలా? ప్రజలెటు పోతే నాకేంది నేను సంపాదించుకోవడమే ముఖ్యం అనుకునే వాళ్లు కావాలా? తేల్చుకోండన్నారు.

# వామపక్ష పార్టీలకు ఏమైంది.?

తమ సమస్యలపై గళం విప్పుతారని వామపక్ష పార్టీలు అంటే సర్కారు వెన్నులో వణుకు. ప్రజల కోసం మిలిటెంట్ పోరాటానికైనా వెనుకాడరని అధికారంలోకి రావాలంటే కమ్యూనిస్టులతో మిత్రుత్వం నెరపాల్సిందే అన్నది ఒకప్పటి ఎన్నికల స్ట్రాటజీ అలాంటి కమ్యూనిస్టు పార్టీలైన సీపీఐ, సీపీఎం ఎన్నికల రాజకీయాల్లో తన ఉనికిని కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్న దీన స్థితిలో ఉన్నాయి.

### అసెంబ్లీలో రెండెంకల సీటు నుండి సున్నాకు పతనం

తెలంగాణలో గడ్డపై కమ్యూనిస్టు పార్టీల ప్రాభవం ఒకప్పుడు అంతా ఇంతా కాదు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నిన్నటి తెలంగాణ ఉద్యమం వరకు ఎర్రజెండా పాత్ర మరువలేనిది. అలాంటిది ఇవాళ తమ ఉనికి కోసం కొట్లాడే పరిస్థితి నెలకొంది. ఎన్నికల రాజకీయాల్లో కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేస్తే ఎక్కువ సీట్లు గెలుస్తామనుకునే పార్టీలు ఇవాళ కమ్యూనిస్టులకు ఏదో ఒకటి సీటు ఇస్తాం.. మాతో కలిస్తే కలవండి లేదంటే మీ ఇష్టం అన్న పరిస్థితికి ఎర్రజెండా పార్టీలు దిగజారాయి. తొలి సార్వత్రిక ఎన్నికలు దేశంలో 1952లో జరిగాయి. ఆ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతం నిజాం ఏలుబడిలో హైదరాబాద్ రాష్ట్రంగా ఉంది. ఇక అప్పటికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడలేదు. మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా ఆంధ్ర ప్రాంతం ఉంది. ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టులు పోటీ చేసి 41 స్థానాల్లో గెలిచారు. తెలంగాణ లో చిన్న చిన్న పార్టీలన్నింటిని కలుపుకుని డెమొక్రటిక్ ఫ్రంట్ పేరుతో కమ్యూనిస్టు పార్టీ బరిలోకి దిగి 37 స్థానాల్లో గెలిచింది. 1962 లో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిపోయి సీపీఐ, సీపీఎం పార్టీలుగా రూపొందాయి. అప్పటి నుంచి ఆ రెండు పార్టీలు తమ ప్రాభవాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత ప్రతీ ఎన్నికల్లో వారి ఓటింగ్ శాతం, సీట్లు తగ్గిపోయాయి. ఇక తెలంగాణ ఏర్పడే నాటి పరిస్థితులను గమనిస్తే.. 2014లో ఉమ్మడి రాష్ట్రంలోనే సాధారణ ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన తర్వాత జరిగిన ఎన్నికలు ఇవి. ఇందులో అప్పటికే తెలంగాణ చాంపియన్ గా టీఆర్ఎస్, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ బరిలో ఉంటే, టీడీపీ, వైఎస్ఆర్సీపీ, బీజేపీ, ఎంఐఎం లతో పాటు సీపీఐ, సీపీఎం పార్టీలు ప్రధాన పార్టీలుగా పోటీ పడ్డాయి. టీఆర్ఎస్ ఆ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఈ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం లు కేవలం చెరో స్థానాన్ని మాత్రమే గెల్చుకున్నాయి. ఎస్టీ నియోజకవర్గాలైన భద్రాచలం నుండి సీపీఎం తరపున సున్నం రాజయ్య, సీపీఐ పార్టీ తరపున పోటీ చేసి దేవరకొండ నియోజకవర్గం నుండి రవీంద్రనాయక్ మాత్రమే గెలిచారు. ఆ ఎన్నికల్లో సీపీఐ 38 స్థానాల్లో పోటీ చేస్తే ఒక్క సీటు మాత్రమే గెల్చుకుంది. ఇక సీపీఎం 68 స్థానాల్లో పోటీ చేసి కేవలం ఒక్క సీటులో మాత్రమే గెలిచింది. సీపీఐకి 2014లో 2.54,859 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అంటే మొత్తం ఓట్లలో సీపీఐ సాధించిన ఓటింగ్ శాతం కేవలం 0.53 శాతం మాత్రమే. 2009 ఎన్నికలతో పోల్చితే సీపీఐ ఓటింగ్ 0.69 శాతం తగ్గింది. సీపీఎం విషయానికి వస్తే మొత్తం 4,07,376 ఓట్లను సాధించగా ఓటింగ్ శాతం 0.84 మాత్రమే. 2009 ఎన్నికలతో పోల్చితే సీపీఎం కూడా 0.59 శాతం ఓట్లను కోల్పోయింది. ఇక సీపీఐ, సీపీఎం పార్టీలతో పోల్చితే..తెలంగాణలోని ప్రాతినిధ్యం లేని బీఎస్పీ పార్టీ నుంచి ఇద్దరు, మరో ఇద్దరు ఇండిపెండెంట్లు గెలవడం విశేషం. ఈ విధంగా వామపక్ష పార్టీలు ఎన్నికల రాజకీయాల్లో మసకబారడం మొదలుపెట్టాయి.

### 2018 ఎన్నికల్లోను ఒక్క సీటు గెలవని వామపక్షాలు

ఇక 2014 తర్వాత వచ్చిన ముందస్తు ఎన్నికల్లో వామపక్ష పార్టీల పరిస్థితి మరీ ఘోరం. 2018 ఎన్నికలకు వస్తే ఆ ఎన్నికల్లోను రెండు ఎర్రజెండా పార్టీలు మరింత క్షీణ దశకు చెరుకున్నట్లు ఓటింగ్ శాతం చెబుతోంది. ఈ ఎన్నికల్లో సీపీఐ మూడు స్థానాల్లోనే పోటీకి దిగింది. కానీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. సీపీఎం 26 స్థానాల్లో బరిలోకి దిగి ఒక్క సీటు గెలవలేదు. ఈ ఎన్నికల్లో సీపీఐ కేవలం 83,215 ఓట్లు మాత్రమే సాధిస్తే, సీపీఎం 91,099 ఓట్లు మాత్రమే సాధించింది. 2014 ఎన్నికల్లో సీపీఐ 0.53 శాతం ఓట్లు సాధించగలిగితే 2018 ఎన్నికల్లో 0.40 శాతం ఓట్లు మాత్రమే సాదించింది. 0.13 శాతం ఓట్లను కోల్పోయింది. ఇక సీపీఎం 2014 ఎన్నికల్లో 0.84 శాతం ఓట్లను సాధిస్తే, 2018 వచ్చే నాటికి ఆ పార్టీ సాధించిన ఓటింగ్ శాతం 0.44 శాతం మాత్రమే. సీపీఎం పార్టీ 0. 4శాతం ఓట్లను కోల్పోయింది.

### 2023 ఎన్నికల్లో ఖాతా తెరుస్తారా.. డకౌట్ అవుతారా.?

2023 ఎన్నికల్లో సీపీఐ ఒక్క స్థానంలోనే బరిలోకి దిగింది. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న సీపీఐ పార్టీ, కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును బరిలోకి దింపింది. అయితే ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి బరిలో ఉన్నారు. ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. అయితే సీపీఐ పార్టీ గెలుపు కూడా అంత సులువుగా లేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ఓటింగ్ అంతా సీపీఐకి షేర్ అవుతందా లేదా అన్న ఆందోళన ఎర్రజెండా పార్టీ నేతల్లో నెలకొంది. మరో వైపు బరిలో దిగిన జలగం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక ఓట్లను చీల్చుతే అది సీపీఐ కి నష్టం చేకూరే అవకాశం ఉంది. కాబట్టి సీపీఐ గెలుపు ఇక్కడ నల్లేరు మీద నడకలా మాత్రం లేదు.ఇక సీపీఎం పార్టీ ఒంటరిగానే ఈ ఎన్నికల్లోనూ బరిలోకి దిగింది. మునుగోడులో చేసిన సాయానికి బీఆర్ఎస్ తో పొత్తు ఉంటుందని భావించినా.. కాంగ్రెస్ తో కలిసి పోటీలో దిగుదామనుకున్నా... అదీ కుదరక చివరకు ఈఎన్నికల్లో ఒంటరిగానే బరిలో నిలిచింది. తెలంగాణలో 17 స్థానాల్లో సీపీఎం తన అభ్యర్థులను నిలబెట్టింది. పాలేరు నియోజకవర్గంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్వయంగా ఎన్నికల బరిలో నిలిచారు. ఇక ఈ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు ఎన్నికల్లో నిలబడటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల్లో ఇద్దరు వామపక్ష పార్టీ సారథులు గెలిచి అసెంబ్లీలో కాలుపెడతారా.. లేక 2018 ఎన్నికల మాదిరి వామపక్ష పార్టీలు డకౌట్ అవుతాయా అన్నది చూడాలి.

### రెపరెపలాడిన ఎర్రజెండా ఎందుకు తల దించింది..?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ, సీపీఎం పార్టీలది. రైతులు, కార్మికులు, వ్యసాయ కూలీలు, పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, కరెంటు చార్జీల పెంపు ప్రజా సమస్యలే ఏజెండాగా పని చేసేవి. ఆయా ప్రభుత్వాలు సైతం కమ్యూనిస్టు పోరాటాలకు భయపడి వారి ఎజెండా అమలుకు సిద్ధపడేవి. అలాంటి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయి. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలు ఇవాళ శాసన సభలో ప్రాతినిధ్యం లేని పరిస్థితికి దారి తీసింది. భూపోరాటలతో రాష్ట్ర సర్కార్ ను ముప్పతిప్పలు పెట్టిన పార్టీలు ఇవాళ పార్టీకి ఊపిరిలూదేందుకు కష్టపడాల్సి వస్తోంది. తెలంగాణ ఉద్యమం కారణంగా ఈ రెండు పార్టీలు తమ ఉనికిని కోల్పోయాన్నది కొందరి రాజకీయ విశ్లేషకుల వాదన. ప్రజా సమస్యల కన్నా పెద్ద డిమాండ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు వామపక్ష పార్టీలకు తెలంగాణలోనే బలమెక్కువ. అయితే ఇక్కడి ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను గుర్తించడంలో రెండు పార్టీలు విఫలమవడమే ఇందుకు కారణమని చెబుతారు. ఆలస్యంగా అయినా సీపీఐ తెలంగాణకు మద్ధతు పలకగా, సీపీఎం పార్టీ సమైక్యాంధ్రకు కట్టుబడి ఉంది. ఈ వైఖరి కారణంగా సీపీఎం తెలంగాణలో కొంత వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇక సీపీఐ తెలంగాణకు మద్దతు ఇచ్చినా, అందుకు తగిన రీతిలో పోరాటరూపాలను ఎంచుకుని దూకుడుగా తెలంగాణ ప్రజల మనసు గెలిచేలా సరైన ప్రణాళికతో పని చేయకపోవడం వల్ల వెనుకపడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రజా సమస్యలను గుర్తించి, పోరాడే ప్రణాళిక సరిగా లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నది బహిరంగ రహస్యమే.

### విలీనం సాధ్యమేనా..

రెండు తెలుగు రాష్ట్రాల్లో వామపక్ష పార్టీలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఈ స్థితి నుండి గట్టెక్కాలంటే సీపీఐ, సీపీఎంలు విలీనం కావాలన్న డిమాండ్ రెండు పార్టీల్లో గట్టిగానే వినిపిస్తోంది. కాని వర్గ శత్రువు ఎవరు అన్న అంశంపై రెండుపార్టీల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. ఈ కారణంతో రెండు పార్టీల మధ్య వైరుధ్యం కొనసాగుతోంది. అయితే తాజా రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేస్తేనే ఈ రెండు పార్టీలకు రాజకీయాల్లో మనుగడ సాధ్యమని లేదంటే రోజు రోజుకు ఎర్రజెండా ప్రాభవం తగ్గిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కూడా ఒక్క సీటు గెలవకపోతే ఈ రెండు పార్టీల్లోని కార్యకర్తల్లో నైరాశ్యం, ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం ఖాయమని విశ్లేషిస్తున్నారు.

# వారంతా జైలుకే

బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. వల్లభాయ్ పటేల్ కృషి వల్లే రజాకార్ల నుంచి తెలంగాణ విముక్తి పొందిందని అమిత్ షా గుర్తు చేశారు. ఓవైసీకి భయపడే కేసీఆర్ విమోచన దినోత్సవాలు జరపడం లేదని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం రాగానే విమోచన దినోత్సవాలను అధికారికంగా జరుపుతామని హామీ ఇచ్చారు. బైరాన్‌పల్లిలో అమరవీరుల కోసం స్మారక స్తూపం నిర్మిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుటుంబ పార్టీలన్న అమిత్ షా బీజేపీ ప్రజల పార్టీ అని చెప్పారు.మోడీ హయాంలో దేశ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. మోడీ కొత్త పార్లమెంట్ నిర్మించి దేశం గర్వించేలా చేశారని కొనియాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం రాగానే బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. అవినీతిలో కేసీఆర్ పాలన అగ్రస్థానంలో ఉందని మండిపడ్డారు. కాళేశ్వరం, మిషన్ భగీరథలో భారీ అవినీతి జరిగిందని అమిత్ షా ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధమైన 4 శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఫసల్ బీమా అమలు చేస్తామని చెప్పారు. పేదలకు వైద్యం కోసం 10 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.మోడీ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణకు సరైన న్యాయం లభిస్తుందన్నారు అమిత్ షా. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఔటర్ రింగ్ రోడ్డు, మియాపూర్ భూ కుంభకోణానికి అవినీతికి పాల్పడ్డారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి నాయకులను జైలుకు పంపుతామన్నారు. రైతుల పంట బీమా సొమ్మును బీజేపీ ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు.

# ఇండియాకు ప్రియాంక చోప్రా గుడ్‌బై

బాలీవుడ్ సుందరి, మిస్ వరల్డ్ 2000, పద్మశ్రీ ప్రియాంకా చోప్రా గుడ్‌బై చెబుతుందా అంటే అవుననే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. 2002లో తమిళ చిత్రంతో సినిమాల్లో అడుగుపెట్టిన ఆ అమ్మడు ఇక ఆ తర్వాత బాలీవుడ్‌లో అడుగుపెట్టి 2017 వరకు అగ్ర కథానాయికగా రాణించింది. 2017లో బే వాచ్ సినిమాతో హాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత వరుసగా అక్కడి సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తు చేతి నిండా ఆఫర్లతో దూసుకుపోతున్నది. ఈ క్రమంలో 2018లో హాలీవుడ్ నటుడు, సింగర్ తనకన్నా చిన్నవాడైనా నిక్ జోనాస్‌ను వివాహం చేసుకున్న ఆమె అక్కడే స్థిరపడింది. ఇక అప్పటినుంచి బాలీవుడ్‌లో అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్నది. 2021లో వచ్చిన వైట్ టైగర్ అనే సినిమాలో చివరగా కనిపించిన ఈ అమ్మడు పెళ్లి తర్వాత ఐదేండ్లలో చేసింది రెండు హిందీ సినిమాలే కావడం గమనార్హం. పూర్తిగా ఇంగ్లీష్ సినిమాలపైనే దృష్టి పెట్టిన ప్రియాంక ముంబైలోని దీంతో ముంబైలోని తన కలల సౌధమైన తన ఇంటిని అమ్ముకోవడమే కాక తన రెండు ప్రాపర్టీలను అమ్మేసినట్లు తెలుస్తోంది. అంధేరిలోని అపార్ట్‌మెంట్ తొమ్మిదో ఫ్లోర్‌ను దాదాపు రూ.6 కోట్లకు అమ్మగా 36 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించినట్లు వార్తలు వచ్చాయి. , దీంతో పాటు మరో రెండు ఖాళఈ స్థలాలను కూడా అమ్మేశారని, ఈ వ్యవహారాలన్నింటినీ ప్రియాంక తల్లి మధు చోప్రా చూసుకున్నట్లు సమాచారం. దీంతో హిందీ ఇండస్ట్రీ వదిలి వెళుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతున్నది. తాజాగా ప్రియాంక హాలీవుడ్ స్టార్ నటుడు ఇద్రీస్ ఎల్బాతో కలిసి ఎడ్స్ ఆఫ్ స్టేట్ అనే యాక్షన్, కామెడీ చిత్రం చేస్తున్నది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రియాంక నెట్ వర్త్ రూ. 650 కోట్ల వరకు ఉంది.



# మమ్ముటి మా వర్క్‌ను ఫుల్ ఎంజాయ్ చేశారు : జ్యోతిక

ఏడు పదుల వయస్సు దాటినా ఆ ఛాయలేవీ కనిపించకుండా మెయింటైన్ చేసే వ్యక్తుల్లో టాప్‌లో ఉంటాడు మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న మమ్ముట్టి నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి . మలయాళ లాంగ్వేజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ముంబై భామ జ్యోతిక ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఏవనీ ఃజీఎం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నవంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మమ్ముట్టి అండ్ జ్యోతిక టీం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జ్యోతిక మాట్లాడుతూ.. మమ్ముట్టి హోంబ్యానర్‌లో పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. ఇటీవలే ఐజీనినిబీతీ ౌనబీజీట సినిమా చూశా. ఆయన సినిమాలు చేసే విధానం అద్భుతంగా ఉంటుంది. మమ్ముట్టి ప్రయోగాలు చేసేందుకు ఎప్పుడూ రెడీగా ఉంటారు. విభిన్న సినిమాలు చేస్తుంటారు. మమ్ముట్టి సార్ తన పనిని చాలా ఎంజాయ్ చేస్తారని, ఆయనతో పనిచేయడం గౌరవంగా ఉందని చెప్పుకొచ్చింది జ్యోతిక. మమ్ముట్టి ఈ ఏడాది పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఏజెంట్ తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పాడు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. మమ్ముట్టి హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో రాహుల్ శశీంద్రన్ డైరెక్షన్‌లో భ్రమయుగం చిత్రంలో నటిస్తున్నాడు. మరోవైపు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూక (ఃజీళినీనీఎజీ)లో కూడా నటిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. మహి వీ రాఘవ్ డైరెక్షన్‌లో యాత్ర సీక్వెల్ యాత్ర 2లో కూడా నటిస్తున్నాడు.



# అడవి శేషు పక్కన ఆ హీరోయినే



క్షణం, గూఢచారి, ఎవరు, మేజర్ వంటి థ్రిల్లర్ సినిమాలతో హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్. ఇక గత ఏడాది శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్.. ది సెకండ్ కేస్ అనే సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. ఇక ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో అడివిశేష్ ప్రస్తుతం మరో సీక్వెల్‌తో బిజీగా కాబోతున్నాడు. అడివిశేష్ నటిస్తున్న తాజా చిత్రం 'జీ 2'. శేష్ హీరోగా శశి కిరణ్ టిక్కా తెరకెక్కించిన 'గూఢచారి' బాక్సాఫీసు వద్ద హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. 2018లో విడుదలైన ఈ సినిమాకి కొనసాగింపుగా 'జీ2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు వినయ్ కుమార్ దర్శకత్వం వహించనున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న చిత్రంబృందం ఈ మూవీ నుంచి బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌లో అడివిశేష్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ నటి బనితా సంధు నటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. బనితా సంధు బాలీవుడ్ మూవీ అక్టోబర్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా 'జీ2' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది. ఇక ఈ సీక్వెల్‌ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీవీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# నాని అంటే చాలా ఇష్టం

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్ మీడియాతో ముచ్చటించారు. సీనియర్ నటి ఆమని మా అత్త అవటంతో చిన్నప్పుడు నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేదని, చైల్డ్ ఆర్టిస్ట్ గా కొన్ని సినిమాల్లో కూడా నటించానని, అల్లంత దూరాన సినిమా తర్వాత హీరోయిన్ గా తెలుగులో నాకు ఇది రెండో చిత్రమని ఇందులో నేను సిరి అనే ఇంపార్టెంట్ పాత్రలో నటించానని తెలిపింది. సంజయ్ గారు కథ చెప్పినప్పుడు ఎక్సైటింగ్ గా అనిపించిందని, ఇది ఒక కంప్లీట్ ఫన్ ఎంటర్టైనర్, కామెడీతో పాటు కంటెంట్ కూడా ఉంది. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్టైన్ అవుతారని నమ్మకం ఉందని చెప్పుకొచ్చింది. క్రికెట్ లో ధోనీ లాస్ట్ లో వచ్చి ఎలా సిక్స్ లు కొడతారో అలా ఈ సినిమాలో నా పాత్ర ఉంటుందని డైరెక్టర్ అంటుంటారని, సినిమా క్లైమాక్స్ లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇస్తానని, సీరియస్ క్యారెక్టర్ అయినా సిచువేషన్ మాత్రం చాలా కామెడీగా ఉంటుంది. నా రియల్ లైఫ్ కి రిలేటబుల్ గా ఈ పాత్ర ఉంటుందని తెలిపింది. అమాయకులైన తండ్రి కొడుకులు ఈజీ మనీ కోసం ఎలాంటి పనులు చేస్తారనేది ఈ సినిమా మెయిన్ కాన్సెప్ట్ కాగా ఈ పాయింట్ నే దర్శకుడు చాలా ఫన్నీగా చూపించారని. ఇందులో బిట్ కాయిన్ చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుందని తెలిపింది.సన్నీకి టెలివిజన్ లో చాలా ఎక్స్పీరియన్స్ ఉంది.

బిగ్ బాస్ లో ప్రేక్షకులు తనని ఎలా చూశారో సెట్ లోనూ ఆయన అలానే ఉంటారని, సౌండ్ పార్టీ టైటిల్ కి కరెక్ట్ ఎగ్జాంపుల్ గా నటించారని, సెట్ లో చాలా సపోర్ట్ చేశారని తెలిపింది. ఇందులో సిచువేషన్ కి తగ్గట్టుగా రెండు పాటలు మాత్రమే ఉంటాయని, డైరెక్టర్ సంజయ్ రైటింగ్ చాలా డిఫరెంట్ గా ఉంటుందన్నారు. జయశంకర్ ప్రజెంటర్ గా ఉండడం ఈ సినిమాకు ప్లస్ అయిందని, నిర్మాతలు రవి, మహేంద్ర గజేంద్రలు చాలా సపోర్ట్ చేశారని పేర్కొంది. తెలుగులో నాకు నచ్చిన హీరోయిన్ సాయి పల్లవి. ఆమె చేసే రోల్స్ లాంటివి చేయాలని ఉంటుంది. హీరోల విషయంలో నాని అంటే నాకిష్టం".

# పూజా కార్యక్రమాలతో అశ్విన్ బాబు హీరోగా గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నంబర్ 1 ప్రారంభం



య ్ ు ు వ
కథానాయకుడు అశ్విన్ బాబు కొత్త సినిమా ఆదివారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 1గా మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మిస్తున్న చిత్రమిది. అప్సర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ నిర్మాతలు సుధాకర్ రెడ్డి, 'ఠాగూర్' మధు, శిరీష్ రెడ్డి, ఎర్రబెల్లి విజయ్ కుమార్ రావు జ్యోతి ప్రజ్వలన చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి 'సోలో బ్రతుకే సో బెటర్' దర్శకుడు సుబ్బు మంగాదేవి కెమెరా స్విచ్ఛాన్ చేయగా... 'నాంది' దర్శకుడు విజయ్ కనకమేడల క్లాప్ ఇచ్చారు. 'బింబిసార' దర్శకుడు వశిష్ట తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. దర్శక నిర్మాత ఓంకార్ స్క్రిప్ట్ అందజేశారు.చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "అశ్విన్ బాబుతో సినిమా చేయడం సంతోషంగా ఉంది. 'హిడింబ' సినిమాతో ఇటీవల ఆయన మంచి విజయం అందుకున్నారు. దాని తర్వాత మరో వైవిధ్యమైన కథతో మా సంస్థలో సినిమా చేస్తున్నారు. కొత్త కథ, కథనాలతో రూపొందుతున్న న్యూ ఏజ్ సినిమా ఇది. సోమవారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తున్నాం. తొలి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతుంది. ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో సినిమా చేస్తున్నాం. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తాం" అని అన్నారు. అశ్విన్ బాబు సరసన దిగంగనా సూర్యవంశీ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో 'హైపర్' ఆది ప్రధాన పాత్రలో నటించనున్నారు.ఈ చిత్రానికి ఎడిటర్ : ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ : సాహి సురేష్, మ్యూజిక్ డైరెక్టర్ : వికాస్ బడిస, డీవోపీ : దాశరథి శివేంద్ర, నిర్మాత : మహేశ్వర్ రెడ్డి మూలి, దర్శకత్వం : అప్సర్.

# 24న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆదికేశవ




పంజా వైష్ణవ్ తేజ్ సినిమా 'ఆదికేశవ' ఈ నెల 24న విడుదలకి సిద్ధం అవుతోంది. శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వం వహించి, శ్రీలీల కథానాయికగా చేసిన ఈ సినిమా షూటింగ్ సమయంలో వైష్ణవ్ తేజ్ ఆహారం విషయంలో ఆసక్తికరం అంశం బయటపెట్టాడు. వైష్ణవ్ తేజ్ లంచ్ లో ఏమి తింటాడో తెలిస్తే షాకవుతారు. పంజా వైష్ణవ్ తేజ్ ఈ నెల 24న విడుదలకి సర్వం సిద్ధం అయింది. శ్రీకాంత్ రెడ్డి మొదటి సారిగా ఈ సినిమా తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీలీల కథానాయిక, మలయాళం నటుడు జోజు జార్జి ఇందులో విలన్ గా కనపడనున్నాడు. ఈ సినిమాతో వైష్ణవ్ తేజ్ ని ఒక మాస్ నటుడిగా కూడా చూడొచ్చు. ఈ సినిమా ఇంతకు ముందే విడుదల కావలసి వుంది, కానీ ప్రపంచ క్రికెట్ కప్ 23 నిన్న ఆదివారం వరకు ఉండటంతో ఈనెల 24న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో కొన్ని ఆసక్తికరం అంశాలు చోటు చేసుకున్నాయి. వైష్ణవ్ తేజ్ షూటింగ్ జరిగే సమయంలో రోజూ మధ్యాహ్నం లంచ్ ఏమి తినేవాడో తెలిస్తే మీరు షాకువతారు. అతను బెండకాయ వేపుడు చేయించుకొని తెమ్మని అదే తినేవాడట. ఎందుకు అలా అంటే, 'బెండకాయ వేపుడు అంటే నాకిష్టం, అందుకని అది తినేవాడిని' అని చెపుతున్నాడు వైష్ణవ్ తేజ్. అయితే ఇదేదో ఒకరోజు, రెండు రోజులు కాదు, రోజూ బెండకాయ వేపుడు తినేవాడు వైష్ణవ్. లంచ్ సమయం వచ్చింది అంటే, షూటింగ్ లో ప్రత్యేకంగా బెండకాయ వేపుడు వైష్ణవ్ కి చేసేవారు. అయితే దానికి ఏమంత కష్టపడనవసరం లేదు. షూటింగ్ లో ఎలాగు వంట చేస్తారు, అప్పుడే ఈ బెండకాయ వేపుడు కూడాను. అది కూడా చాలా సులువుగా వండే కూర, అందుకని దీనికి ఎక్కువ సమయం అవసరం లేదు, అలాగే ఎక్కువ కష్టపడనవసరం లేదు కూడాను.

# గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ఎదురుగాలి

# ఈసారి తలసాని గెలవడం కష్టమేనా.?

## - సనత్‌నగర్‌లో ఈసారి కొత్త ఎమ్మెల్యే కోసం ఓటర్ల ఆరాటం
## - కాంగ్రెస్ గాలిలో కొట్టుకుపోనున్న గులాబీ పార్టీ అభ్యర్థులు
## - 10 ఏళ్లు మంత్రిగా, ఎమ్మెల్యేగా తలసానికి వ్యతిరేకత



**సనత్ నగర్(ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సనత్ నగర్ నియోజకవర్గంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, మంత్రిగా, ఎమ్మెల్యేగా 10 ఏళ్ల పాటు అన్నీ తానై వ్యవహరించారు. కానీ అదే తరహాలో ప్రజల వ్యతిరేకతను సైతం కూడగట్టుకున్నారు. ప్రజల చిన్నచిన్న సమస్యలను కూడా తీర్చలేక దానికి వదిలేసారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఎన్నికల ప్రచారంలో ఇంటింటా తిరుగుతున్న తలసానికి స్థానిక ప్రజల నుండి వ్యతిరేకత ఎదురవుతుంది ఏదో ఒకటి చెప్పి అక్కడి నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు మంత్రి తలసాని. పాదయాత్ర తర్వాత ప్రజలు మాత్రం ఆయనపై విముఖత చూపిస్తున్నారు. రెండుసార్లు గెలిపించిన మా సమస్యలు తీర్చలేదంటూ మహిళలు బహిరంగంగా ఆరోగ్యస్తున్నారు.

### మంత్రి పదవి కోసం టీడీపీకి గుడ్ బై..

2014లో తెలంగాణ వచ్చాక తలసాని మాతృసంస్థ, తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఇందులో భాగంగానే కేసీఆర్ గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ మారికే మంత్రి పదవి ఇస్తామని చెప్పి తలసానిని కేసీఆర్ లొంగదీసుకున్నారు.

### ముందస్తు ఎన్నికల్లో తొలిసారి కారు గుర్తుపై..

మంత్రి పదవికి ఆశపడ్డ తలసాని, వెంటనే కారెక్కేశారు. దీంతో తెలంగాణ తొలి మంత్రిమండలిలో తలసాని భాగమయ్యారు. తర్వాత 2018లో ముందస్తు ఎన్నికల్లో భాగంగా తలసాని తొలిసారిగా టీఆర్ఎస్ పార్టీ తరుపున కారు గుర్తుపై పోటీ చేసి గెలిచారు.

### కారు గుర్తుపై తలసాని రెండోసారి పోటీ..

ప్రస్తుతం రెండోసారి కారు గుర్తుపై తలసాని పోటీ చేస్తున్నారు.

ఈ క్రమంలోనే గత 10 ఏళ్లుగా మంత్రిగా, ఎమ్మెల్యేగా హైదరాబాద్ లో చక్రం తిప్పిన తలసానికి ఈసారి బాగా ఎదురుగాలి వీస్తోంది. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా సనత్‌నగర్ నుంచి ఎన్నిక కావాలని ఉవ్విళ్లూరుతున్న శ్రీనివాస్ యాదవ్, ఆ కలనెరవేరకుండానే వెనుదిరిగే అవకాశాలున్నాయి.
కాంగ్రెస్ నుంచి ఉన్నత విద్యావంతురాలైన మహిళా అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ ఒకపక్క, మరోపక్క బీజేపీ నుంచి మర్రి శశిధర్ రెడ్డి తలసాని ఓటమిని నిర్దేశిస్తున్నారు.

### కోట నీలిమ నుంచి తలసానికి మొండి'చేయి'..

మంత్రి తలసానికి ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి తీవ్ర పోటీ ఎదురుకానుంది. యాంటీ ఇన్ కంబెన్సీ (ప్రభుత్వ వ్యతిరేకత) ఓట్లన్నీ డా.కోట నీలిమకు పడే అవకాశాలు భారీగా ఉన్నాయి. ఎందుకంటే గత 10 ఏళ్లుగా ఒకే వ్యక్తిని, అదీ సికింద్రాబాద్ నుంచి తరలివచ్చిన తలసానిని మరోమారు భరించే స్థితిలో ఓటర్లు లేనట్టు తెలుస్తోంది. అందుకోసమే ఈసారి తెల్లసానికి గెలుపు అంత ఈజీ కాకపోవచ్చు.

### ఈ వర్గాలన్నీ తలసాని దూరం..

ఇంకోవైపు ఈసారి మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలనే నినాదం సనత్‌నగర్‌లో విపరీతంగా పెరిగింది.
దీంతో ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు, బీసీలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు అంతా కాంగ్రెస్ పక్షాన నిలుస్తున్నారు. కోట నీలిమాకు జై కొడుతున్నారు.

### సివిల్ విషయాల్లోనూ తలసాని జోక్యం..

10 ఏళ్లుగా తలసాని వేల కోట్ల రూపాయలను సంపాదించారని, ఎక్కడ పడితే అక్కడ కాలు మోపి కబ్జాలు, రౌడీయిజం, దాదాగిరి చేయిస్తూ ప్రభుత్వంలో పెద్ద మనిషిగా చలామణి అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. తలసాని ఉన్నత విద్యావంతుడు కాదని, పరిపాలన తెలియదని, ప్రజలను మోసగించి, భయపెట్టి వేల కోట్ల రూపాయల ఆస్తులను పోగేశారని, ప్రజలకు సేవ చేయకుండా, ప్రజల ఆస్తులే కొల్లగొట్టారని, సివిల్ కాంట్రాక్టుల్లోనూ కలగజేసుకున్నారని సనత్ నగర్ నియోజకవర్గ ఓటర్లు అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఇదే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు నియోజకవర్గ మొత్తం ప్రచారం చేస్తూ తలసాని గెలుపును అడ్డుకుంటున్నారు.

### పోలింగ్ కోసం వేచిచూస్తున్న సామాన్య ఓటర్లు..



సామాన్య మానవులకు, సాధారణ ఓటర్లు, సనత్ నగర్ నివాసితులు తమకు ప్రభుత్వం వల్ల, స్థానిక మంత్రి వల్ల జరిగిన నష్టంపై పోలింగ్ నాడు ఓట్లతో సమాధానం చెప్తామని అంటున్నారు. ఇదే జరిగితే తలసానికి ఓటమి ఖాయమని విశ్లేషకులు సూచిస్తున్నారు.

### సామాన్యుడికి తలసాని సారీ చెప్పేవారా.?

నేను తప్పు చేశా, నన్ను క్షమించండి. ఏఎంసీ చైర్మన్ రాజేష్ బాబుతో పాటు గిరిజన బిడ్డలందర్నీ క్షమించమని అడుగుతున్నా అంటూ సారీ చెప్పారు. ఈ మధ్యనే హైదరాబాద్‌లో జరిగిన స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవంలో మంత్రి తలసాని ఓ వ్యక్తిని కాలర్ పట్టి వెనక్కి లాగి చేయి చేసుకున్నాడు. అప్పట్లో ఇది రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంచలనంగా మారింది. బాధితుడు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబుగా గుర్తించారు. దీంతో వివాదం పెద్దగా అవుతుందని, గిరిజనుల కారణంగా మంత్రి పదవి పోతుందన్న భయంతో 'సారీ' చెప్పి చేతులు తెలుపుకున్నారు తలసాని . అదే సమాన్య పౌరుడు అయితే తలసాని అలా క్షమాపణ చెప్పేవారా.? అని నియోజకవర్గంలో రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ నేతలు, బీజేపీ క్యాడర్ సైతం ఇలాంటి సంఘటనల గురించే ఓటర్లకు చెప్పి ప్రశాంతమైన సనత్ నగర్ కోసం ఓట్లేయాలని కోరుతున్నారు.

### తలసాని ఓడి బీఆర్ఎస్ గెలిస్తే..

ఒకవేళ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి తలసాని ఓడిపోతే మంత్రి పదవి రావడం కష్టమవుతుంది. అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తలసాని గెలిస్తే, ఖచ్చితంగా కాంగ్రెస్ గూటికి చేరడం గ్యారెంటీ అని నియోజకవర్గంలో కొందరు ఓటర్లు తమ అభిప్రాయాలను చెబుతున్నారు. రెండు కాకుండా కాంగ్రెస్ లేదా బీజేపీ ప్రభుత్వం ఏర్పడి, తలసాని ఓటమిపాలైతే ఏం చేయనున్నారో అనేది ఆసక్తికరంగా మారింది.

# కాంగ్రెస్ రాకపోతే మళ్లీ గులాబీ గూటికేనా.?

## - వచ్చేది బీఆర్ఎస్ సర్కారే అంటున్న శేరిలింగంపల్లి ఓటర్లు - కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కు నైతిక విలువలు లేవంటూ ప్రశ్నలు
## - ఎమ్మెల్యే పదవి కోసం కన్నతల్లి లాంటి పార్టీకి తిలోదకాలు - కార్పోరేటర్ దంపతులపై గుర్రుగా ఉన్న ఓటర్లు
## - 124.9 కోట్ల ఆస్తి ప్రకటించిన జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లాలోని కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గం శేరిలింగంపల్లిలో కార్పోరేటర్ల దంపతుల గురించే చర్చ జరుగుతోంది. ఎందుకంటే మాదాపూర్, హాఫీజ్ పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లుగా ఉన్న వీ జగదీశ్వర్ గౌడ్, ఆయన భార్య పూజిత ఇద్దరూ హస్తం గూటికి చేరారు. బీఆర్ఎస్ సిట్టింగ్ కార్పోరేటర్లుగా ఉండి, పదవి పై వ్యామోహంతో ఏకంగా ఎమ్మెల్యేకే ఎదురుతిరిగారు.

### హ్యాట్రిక్ రేసులో అరికెపూడి గాంధీ..

ఇప్పటికే అరికెపూడి గాంధీ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు తాజాగా గెలిస్తే హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో చరిత్ర లిఖించనున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా, అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీకి సపోర్ట్ చేసి గెలిపించాల్సిన బాధ్యత ఉన్న కార్పోరేటర్ దంపతులు జగదీశ్వర్ గౌడ్, పూజిత అవేమీ పట్టించుకోకుండా ఎమ్మెల్యే అవ్వాలని ఆశతో నేరుగా హస్తం పార్టీలో చేరారు. ఈసారి ఎమ్మెల్యే కావడమే లక్ష్యంగా అధికార పార్టీని విడిచిపెట్టారు.

### ఈ కార్పోరేటర్ చాలా రిచ్ గురూ..

తొలుత హాఫీజ్ పేట డివిజన్ కార్పోరేటర్ గా 2009 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పక్షాన ప్రాతినిథ్యం వహించారు. తర్వాత మాదాపూర్ డివిజన్ కార్పోరేటర్‌గా 2016 నుంచి 2020 వరకు అప్పటి టీఆర్ఎస్ పక్షాన పనిచేశారు. రెండోసారి సైతం మాదాపూర్ నుంచి బీఆర్ఎస్ అధినాయకత్వం టిక్కెట్ ఇచ్చి గౌరవించింది. కానీ తల్లి లాంటి పార్టీని మోసం చేసి ఇప్పుడు వ్యామోహంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఆ నైతిక విలువల కంటే అధికారమే ముఖ్యమంత్రిగా మారారని చర్చ జరుగుతోంది.

### కాలం పూర్తి కాకముందే ఎమ్మెల్యే పదవికి తహతహ..

ఈసారి 2020 నుంచి 2023 వరకు కార్పోరేటర్ గా కొనసాగిన జగదీశ్వర్ గౌడ్, కార్పోరేటర్ గా పూర్తి కాలం గడవకముందే ఎమ్మెల్యే అయిపోవాలని భావించారు. ఇందుకోసం టీపీసీసీ చీఫ్



రేవంత్ రెడ్డిని సంప్రదించారు. మరోవైపు పూజిత, హాఫీజ్ పేట బీఆర్ఎస్ కార్పోరేటర్‌గా రెండు సార్లు గెలిచారు. ప్రస్తుతం రెండోసారి కొనసాగుతున్నారు. ఎన్నిసార్లు టికెట్ ఇచ్చిన పాపానికి పార్టీ నే మోసం చేశారు.

### డబ్బుకు కొదవేలేని కార్పోరేటర్లు..

అధికారికంగా వంద కోట్ల రూపాయల ఆస్తులకుపైగా ప్రకటించిన కార్పోరేటర్ దంపతులు, డబ్బుకు వెనుకాడలేదు. తాము అసెంబ్లీకి పోటీ చేయాలన్న ఆలోచనతో ఎంత ఖర్చైనా వెనుకాడకుండా టిక్కెట్ తెచ్చుకున్నారు.
గత 10 ఏళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ నాయకత్వం, అధికార బీఆర్ఎస్ విధానాలపై పోరాడింది. అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన ఈ దంపతులు, అక్కడి నాయకత్వాన్ని బలహీనపర్చారు.మరోవైపు ఈ కార్పోరేటర్ దంపతులపై శేరిలింగంపల్లిల ఓటర్లు నిరాసక్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పార్టీ మారడంపై ఓటర్లు పెదవి విరుస్తున్నారు. అధికారం కోసం ఏ పార్టీ అయిన మారతారు అన్న చర్చ జరుగుతోంది.

### 10 ఏళ్ల అధికారం అనుభవించిన కార్పోరేటర్ దంపతులు..

దర్జాగా 10 ఏళ్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీలో ఉంటూ అధికారం అనుభవించారని, కోట్లాది రూపాయలను సంపాదించి, దంపతులు ఇద్దరికీ కార్పోరేటర్ గా అవకాశం ఇచ్చినా పదవి కోసం మరోసారి పార్టీ మారడాన్ని ప్రజలు సహించలేకపోతున్నారు. ఇలాంటి డర్టీ పాలిటిక్స్ ను తాము ఎంకరేజ్ చేయబోమని పలువురు ఓటర్లు కుండబద్దలు కొట్టారు. ఎన్నికల ముంగిట అవకాశవాద రాజకీయాన్ని తిరస్కరిస్తున్నామని, ఈ మేరకు ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేయబోమన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం జనాల్లో ఉండే అరికెపూడి గాంధీకే ఓట్లు వేస్తామనడం గమనార్హం.

# అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కార్ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపిస్తాం : కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కార్ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపిస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రానున్న వారం రోజుల్లో ప్రధాని మోదీ ఆరు సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ ప్రజల చేతిలోకి చిప్ప వస్తుందని అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతికి మూల్యం తప్పదని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ, ఉప ఎన్నికల్లో డిపాజిట్ రాని కాంగ్రెస్‌కు బీజేపీని విమర్శించే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఫీజులపై నియంత్రణ తీసుకొస్తాంమని... విద్య, వైద్య రంగాన్ని తీర్చి దిద్దుతామన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల నెత్తిమీద భస్మాసుర హస్తమంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మేధావులు, కవులు, కళాకారులు అలోచన చేయాలన్నారు. రైతులు సహా.. అన్ని వర్గాల నుంచి బీజేపీ మ్యానిఫెస్టోకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. బీసీ, ఎస్సీలు బీజేపీ వెంట పూర్తిస్థాయిలో నడవబోతున్నారన్నారు. రైతుబంధును కొనసాగిస్తామని.. వరి పంటకు రూ.3,100 కనీస మద్దతు ధర ఇస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్ల కంటే ఎక్కువ అవసరం ఉండదని తెలిపారు. అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్ళ పట్టాలు ఇస్తామని.. దేశవాళీ ఆవులను రైతులకు ఇస్తామన్నారు. నాలుగు శాతం మతపరమైన రిజర్వేషన్లను ఎత్తేసి హైకోర్టు తీర్పును అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీవి ఆచరణ సాధ్యం కాని హామీలన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలకే దిక్కు లేదు. ఆరు గ్యారంటీలకు దిక్కు ఉంటుందా అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై తగ్గిన ఆసక్తి



**కీవ్ (ప్రశ్న న్యూస్)** రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపట్ల ప్రపంచం నిరాసక్తిని ప్రదర్శిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల అంగీకరించారు. ఈ యుద్ధం తన జీవితాంతం కొనసాగు తుందని, అది చికిత్సే లేని రోగంలా తయారైందని ఉక్రెయిన్ వాసలు నిస్పృహతో చెబుతున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన మొదట్లో ఆన్‌లైన్‌లో విరాళాలు వెల్లువెత్తాయి. ఉక్రెయిన్ ఆయుధాలు కొనడానికి ఈ నిధులు ఎంతో అక్కరకొచ్చాయి. యుద్ధం ఎడతెగకుండా సాగడంతో క్రమంగా విరాళాలు తగ్గుతూ వస్తున్నాయి. ఇంతలో ఇజ్రాయెల్, హమాస్ పోరు విరుచుకుపడటంతో ప్రపంచం దృష్టి అటు మళ్లి ఉక్రెయిన్ యుద్ధానికి జనం మదిలో ప్రాధాన్యం తగ్గుతూ నిధుల ప్రవా హమూ తగ్గిపోయింది. ఇప్పుడు విదేశాల నుంచి వస్తున్న విరాళాలకన్నా స్వదేశంలో సేకరిస్తున్న నిధులే ఎక్కువయ్యాయి. ఉక్రెయిన్ నుంచి రష్యాను తరిమేస్తామంటూ ఈ ఏడాది జూన్‌లో మొదలుపెట్టిన ఎదురుదాడి నత్తనడకగా సాగుతోంది. ఆక్రమిత స్థలాల నుంచి రష్యన్లను పారదోలడంలో ఉక్రెయిన్ విఫలమైంది. తాము అధికారంలోకి వస్తే ఉక్రెయిన్‌కు సాయానికి స్వస్తి చెబుతామని ప్ర తిపక్ష రిపబ్లికన్లు బాహాటంగానే చెబుతున్నందున అమెరికా సహాయం అనిశ్చితిలో పడింది. ఇజ్రా యెల్, హమాస్ పోరుపై దృష్టి కేంద్రీకరిస్తున్న అమెరికా తాను ఉక్రెయిన్‌కు అదనపు నిధులను ఇ వ్వలేనని ప్రకటించింది. ఈయూ లోనూ రాజకీయ విభేదాలు తలెత్తడంతో ఉక్రెయిన్‌కు గతంలో హామీ ఇచ్చిన మేరకు ఆయుధాలను సరఫరా చేయడం లేదు. ఈయూ దృష్టి ఇప్పుడు గాజాపైకి మళ్లింది.

# విస్కీ బాటిల్ రూ.22 కోట్లు



**లండన్ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ అంతర్జాతీయ వేలం సంస్థ సోత్‌బీ లండన్‌లో నిర్వ హించిన వేలంలో మెకలాన్ కంపెనీ తయారు చేసిన 97 ఏళ్ల నాటి సింగిల్ మాల్ట్ విస్కీ రూ.22 కోట్లకు అమ్ముడుపోయి రికార్డు సృష్టించింది. 2019లో ఇదే కంపెనీ తయారు చేసిన విస్కీ రూ.15 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ నెల 18న జరిగిన వేలంలో విస్కీ బాటిల్ ధర రూ.12 కోట్లు పలుకు తుందని నిపుణులు అంచనా వేశారు. కానీ అనూహ్యంగా రూ. 22 కోట్లు పలికి అందరినీ ఆశ్చ ర్యానికి గురిచేసింది. మెకలాన్ కంపెనీ 1926లో ఈ విస్కీని తయారు చేసి.. 60 ఏళ్లు నిలవ చేసింది. దానిని 1986లో 40 బాటిళ్లలో నింపింది. కానీ ఈ కంపెనీ వీటన్నింటిని అమ్మకానికి ఉంచలేదు. కొన్నింటిని మెకలాన్ కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంచింది.

# గాజా పరిస్థితి దయనీయంగా ఉంది

## - గాజాపై ఇజ్రాయెల్ దాడులను తక్షణమే ఆపాలి
## - మానవతావాద ప్రతిపాదన కింద విరమించుకోవాలి
## - ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ పిలుపు

**గాజా (ప్రశ్న న్యూస్):** అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఆకస్మికంగా ఇజ్రాయిల్ పైన దాడి చేసి విచక్షణారహిత్యంగా వందల మందిని చంపింది. ఈ నేపథ్యంలో హమాస్ ను మట్టుబెడతామని ఇజ్రాయిల్ ప్రతిజ్ఞ చేసింది. అన్నట్టుగానే హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా గాజా పైన విరుచుకు పడుతుంది ఇజ్రాయిల్. యుద్ధం ప్రారంభమై నెల దాటినా నేటికీ యుద్ధ కీలలు ఎగసి పడుతున్నాయి. సోమవారం అంటే నేటికీ గాజాలో 4,506 మంది పిల్లలు అలానే 3,027 మంది మహిళలతో సహా 11,078 మంది మరణించారు. కాగా సుమారు 1,500 మంది చిన్నారులతో సహా దాదాపు 2,700 మంది తప్పిపోయారు. వారాంత శిథిలాల కింద చిక్కుకుపోయి చనిపోయినట్లు అనుమానిస్తున్నారు.
అలానే 27,490 మంది పాలస్తీనియన్లు గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రోజు రోజుకి మరణాల సంఖ్య పెరుగుతుండడంతో ఐక్యరాజ్యసమితి ఆందోళన చెందుతుంది. ఈ తరుణంలో మరణాల సంఖ్య పెరుగుతుండడంతో ఆందోళన చెందుతున్న ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మరోసారి గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడుల విరమణ కోసం తన పిలుపునిచ్చారు. ఇప్పటికే చిన్నపిల్లలు, మహిళలతో సహా 11 వేల మందికి పైగా ప్రాణాలను కోల్పోయారని.. గాజాలో మానవతావాద ప్రతిపాదన కింద ఈ యుద్ధం ఇంతటితో విరమించుకోవాలని.. ప్రాణనష్టం పెరగడం, పాఠశాలలు , ఆశ్రయాలు అన్నీ నాశనమై గాజా పరిస్థితి దయనీయంగా ఉందని.. ఈ నేపథ్యంలో తక్షణ మానవతావాద ప్రతిపాదన కింద కాల్పుల విరమణ కోసం నేను నా పిలుపును పునరుద్ఘాటిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588